# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 14 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 347/ పేజీలు : 8 / వెల : రూ.5/-




పండుగ వేళ కస్టమర్లకు అలర్ట్..



భోగి పండగ అందరి కుటుంబాల్లో

## కొత్త వెలుగులు తీసుకురావాలి

పవిత్రమైన ఈ పండగ అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలి
పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలి
భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలి
మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటాం
మీ అందరికీ మరోసారి పండగ శుభాకాంక్షలు : సీఎం చంద్రబాబు

2 లో

## పల్లెలు కళకళలాడుతుంటే...

# సంతోషంగా ఉంది

### పండుగ సందడితో తెలుగు రాష్ట్రాల పల్లెలు శోభాయమానంగా మారాయి

- సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ పుణ్య సమయాన ధాన్య రాశులను
- లోగిళ్లకు మోసుకువచ్చే సంక్రాంతి వేళ భారతీయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు
- రంగవల్లులు..గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగిమంటలు..
- పిండివంటల సమ్మేళనమే సరదాల సంక్రాంతి
- సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి..
- ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తోంది..
- ఈ సంక్రాంతి పండుగ వేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది
- తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను
- ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి :** పండుగ సందడితో తెలుగు రాష్ట్రాల పల్లెలు శోభాయమానంగా మారాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. "సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ పుణ్య సమయాన ధాన్య రాశులను లోగిళ్లకు మోసుకువచ్చే సంక్రాంతి వేళ భారతీయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగి మంటలు.. పిండివంటల సమ్మేళనమే సరదాల సంక్రాంతి. అలాంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి. ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తోంది. ఉపాధికోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలు లేక కొంతవరకు పలుచబడ్డాయి. ఈ సంక్రాంతి పండుగ వేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది.. పల్లె సౌభాగ్యమే దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు సుభిక్షంగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని



మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పవన్ కళ్యాణ్ తెలిపారు.


భోగి పండగ అందరి కుటుంబాల్లో
కొత్త వెలుగులు తీసుకురావాలి
పవిత్రమైన ఈ పండగ అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలి
పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలి
భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలి
2 లో




















# పందెం కొట్టు థార్ కారు పట్టు..

## కోడిపందాల్లో ఈ బరి చాలా కాస్ట్లీ గురూ..

**ఆంధ్రప్రదేశ్‌లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసుల ఆంక్షలను లైట్ తీసుకున్న నిర్వాహకులు గతంలో కంటే రెట్టించిన ఉత్సాహంతో కోడిపందాలను నిర్వహిస్తున్నారు. గుండాట, జూదం కూడా కోడిపందాల బరుల దగ్గరే నిర్వహిస్తున్నారు. మినీ స్టేడియాలను తలపించేలా కోడి పందాల బరులను సిద్ధం చేశారు నిర్వాహకులు.**

ఆంధ్రప్రదేశ్‌లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసుల ఆంక్షలను లైట్ తీసుకున్న నిర్వాహకులు గతంలో కంటే రెట్టించిన ఉత్సాహంతో కోడిపందాలను నిర్వహిస్తున్నారు. గుండాట, జూదం కూడా కోడిపందాల బరుల దగ్గరే నిర్వహిస్తున్నారు. మినీ స్టేడియాలను తలపించేలా కోడి పందాల బరులను సిద్ధం చేశారు నిర్వాహకులు. ఉభయగోదావరి జిల్లాలతో పాటు విజయవాడ, కృష్ణాజిల్లాల్లో చాలాచోట్ల కోడిపందాలను ప్రారంభించారు. భారీ స్క్రీన్లు, ఎల్ఈడీ వెలుగుల్లో కోడిపందాలను నిర్వహిస్తున్నారు. షెడ్యూల్ ప్రకటించి మరీ కోడిపందాలు నిర్వహిస్తోన్నారు. దెందులూరులో %ఖూా%




అంటే కోడిపందాల ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. కాళ్లకు కత్తులతో పందెం కోళ్లు తలపడుతున్నాయి. పందాల్లో పాల్గొనేందుకు ఏపీ నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి విదేశాల నుంచి కూడా పందెంరాయుళ్లు ఏపీకి చేరుకున్నారు. కాగా.. కాకినాడ రూరల్ పెనుగుదురులో కోడిపందాల విజేతలకు రూ.25 లక్షల విలువ గల మహేంద్ర థార్ జీప్ బహుమతిని అందజేయనున్నారు.. జిల్లాలోనే అతిపెద్ద బరిగా పెనుగుదురు నిలిచింది.. నిర్వాహకులు ప్రకటించిన బహుమతితో ఇక్కడ పందెం పోటీలలో పాల్గొనడానికి పందెం రాయుళ్లు ఆసక్తి చూపుతున్నారు.. పండుగ మూడు రోజులు పాటు 63 జతల జోడు పందేలు ఉంటాయని అందులో మెజారిటీ పందేలు గెలిచిన వారికి జీప్ గిఫ్ట్ గా ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.. ఈ ఆఫర్‌తో ఈ బరిపై క్రేజ్ పెరుగుతోంది.. ఒక్క బరిలోనే దాదాపు రూ.5 కోట్లకు పైగానే పందేలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు

## సామాజిక మాధ్యమాల్లో వస్తున్న
# వార్తలు నమ్మొద్దు

**(మొదటిపేజి తరువాయి)** మిగతా 28 మందికి రేపటిలోగా అందిస్తాం. తిరుమల అనేది కోట్లాది మంది హిందువుల మనోభావాలకు సంబంధించిన విషయం. వార్తా ప్రచురణ, ప్రసారం చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలి. మీడియా చేతిలో ఉందని ఇష్టానుసారం అసత్య వార్తలు, ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకుంటాం. పాలక మండలికి, అధికారులకు మధ్య విభేదాలు ఉన్నట్టు వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాను. అందరం సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. భక్తులు ప్రశాంతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటున్నారు" అని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తిరుమలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తితిదే ఈవో శ్యామలరావు అన్నారు. "సమన్వయ లోపంతో తొక్కిసలాట జరిగిందనడం అవాస్తవం. తొక్కిసలాట ఘట న దురదృష్టకరం. దీనిపై విచారణ జరుగుతోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. తితిదే ఛైర్మన్‌తో విభేదించాననే వార్తలు అవాస్తవం" అని ఆయన పేర్కొన్నారు.

## భోగి పండగ అందరి కుటుంబాల్లో
# కొత్త వెలుగులు తీసుకురావాలి

**పవిత్రమైన ఈ పండగ అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలి**
**పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలి**
**భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలి**
**మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటాం**
**మీ అందరికీ మరోసారి పండగ శుభాకాంక్షలు : సీఎం చంద్రబాబు**



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ సీఎం చంద్రబాబు భోగి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. పవిత్రమైన ఈ పండగ అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు తీసుకురా వాలని ఆకాంక్షించారు. పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. "భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికీ మరోసారి పండగ శుభాకాంక్షలు" అని చంద్రబాబు తెలిపారు

# తిరుమలలో మరో అపశృతి..

**(మొదటిపేజి తరువాయి)** ఆర్టీసీ బస్సు పక్కనే ఉన్న లోయలోకి జారిపడి ఊహించని ప్రమాదం జరిగుండేది. తలచుకుంటేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. అదృష్టవశాత్తూ పెను ప్రమాదం తప్పింది. దీంతో శ్రీవారి భక్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం కారణంగా ఆర్టీసీ బస్సు రోడ్డు మధ్యలోనే అడ్డంగా నిలిచిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం కలగడంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న సిబ్బంది క్రేన్ సహాయంతో బస్సును పక్కకు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సులోని పలువురు భక్తులు స్వల్పంగా గాయపడ్డారు. సోమవారం ఒక్క రోజే గంటల వ్యవధిలో పరమ పవిత్రమైన తిరుమలలో రెండు ప్రమాదాలు జరిగాయి. గతంలోనూ మెట్ల మార్గంలో కర జంతువులు దాడి చేయడంతో పలువురు గాయపడ్డారు. చిరుత దడిలో ఓ చిన్నారి మృతి చెందింది కూడా. ఇలా వరుసగా ప్రమాదాలు జరగడం భక్తులకు మింగుడు పడటం లేదు.

## సంక్రాంతి వేళ.. తగ్గేదేలే అంటున్న అత్తవారు..

**108 రకాల పిండి వంటలతో కొత్త అల్లుడికి భోజనం.**

**సంక్రాంతి పండగ హిందువులు జరుపుకునే అతి పెద్ద పండగ.. సంక్రాంతి అంటేనే కొత్త అల్లుళ్ళు, కోడి పందాలు, కొత్త సినిమాలు, ముంగిట ముగ్గులు, గొబ్బెమ్మలు ఇలా సందడే సందడి. కొత్త అల్లుడికి ఈ పండగ సమయంలో జరిగే మర్యాదల గురించి ఎంత చెప్పినా తక్కువే. తమ ఇంటికి వచ్చిన కొత్త అల్లుడిని ఆహ్వానించడం దగ్గర నుంచి ఆహారం అందించే వరకూ వెరీ వెరీ స్పెషల్ గా ఉండాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఓ కొత్త అల్లుడుకి 108 రకాల పిండి వంటలతో ఓ రేంజ్ లో భోజనం పెట్టి వార్తల్లో నిలిచారు.**



సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన కొత్త అల్లుడికి 108 రకాల వంటకాలను చేసి పెట్టడం సర్వసాధారణంగా గోదావరి జిల్లాలో జరిగే విషయమే.. అయితే ఇప్పుడు ఈ అలవాటు తెలంగాణ కు చేరుకున్నట్లు ఉంది.. తాజాగా సంగారెడ్డి పట్టణం శాంతి నగర్ చెందిన రాములు తన కుమార్తె డాక్టర్ నిష వివాహం ఇటీవల డాక్టర్ శ్రీకాంత్ అనే అతనితో జరిగింది. ఈ జంటకు ళ్లి అయిన తర్వాత తొలిసారి సంక్రాంతి పండగ వచ్చింది. ఈ పండగకు తన కూతురు, అల్లుడిని ఇంటికి పిలిచారు. తమ ఇంటికి వచ్చిన కొత్త అల్లునికి 108 రకాల వంటకాలను తయారు చేయించాడు రాములు. వీరితో పాటు రాములు సోదరుడి కుమారుడు కోడలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని చేసిన వంటకాలను రుచి చూసారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..

**పండగ పూట తెలంగాణలో పొలిటికల్ ఫైట్.. కౌశిక్ రెడ్డి అరెస్ట్..**

**కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాలపై చర్చ జరుగుతున్న సమయంలో.. ఒక్కసారిగా ఎమ్మెల్యే సంజయ్ దగ్గరకు వెళ్లారు కౌశిక్ రెడ్డి. ఏ పార్టీ నీదంటూ నిలదీశారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.**

బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్.. పండగ పూట తెలంగాణలో పొలిటికల్ ఫైట్ కొనసాగుతుంది. నిన్న కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో కౌశిక్



రెడ్డి తనను దూషించారని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్. కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఈ కేసులో సంజయ్ స్టేట్ మెంట్ రికార్డ్ చేశారు పోలీసులు.. కలెక్టర్‌లో కొట్లాట విషయంలో కౌశిక్ రెడ్డిపై ఇప్పటికే మూడు కేసులు నమోదయ్యాయి. సంజయ్ పీఏ ఫిర్యాదుతో ఒక కేసు నమోదు చేశారు పోలీసులు. సమావేశంలో గందరగోళానికి కారణమయ్యారన్న %=ఖూ% మహేశ్వర్ ఫిర్యాదుతో రెండో కేసు నమోదు చేశారు. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని గ్రంథాలయ చైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై మూడో కేసు నమోదు చేశారు పోలీసులు.. మొత్తంగా కౌశిక్ రెడ్డిపై 3 కేసులు నమోదయ్యాయి.. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ పోలీసులు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేశారు.. పాడి కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కరీంనగర్ వన్ టౌన్ కు తరలిస్తున్నారు. కరీంనగర్ లో నిన్నటి సమావేశంలో కౌశిక్‌రెడ్డి తనపై దాడి చేశారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొంటున్నారు.. తాను ఎవరినీ దూషించలేదని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్‌లో చేరినవారు రాజీనామా చేశారా అని ఆయన ప్రశ్నించారు.. కేసీఆర్ క్షమాపణ చెబితే తానే రాజీనామా చేస్తానని సంజయ్ పేర్కొన్నారు. కాగా.. ఈ ఘటనపై కాంగ్రెస్.. బీఆర్ఎస్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. అయితే, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసులు నమోదు చేయడాన్ని బీఆర్ఎస్ తప్పుబడుతోంది. సంజయ్ రెచ్చగొట్టడం వల్లే కౌశిక్‌కు కోపం వచ్చింది. ఆవేశంలోనే అలా ప్రవర్తించారని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఒక ఎమ్మెల్యేను పోలీసులు లాక్కెళ్లడాన్ని ఖండించారు ఎమ్మెల్యే గంగుల కమలాకర్. పోలీసులు వెంటనే కౌశిక్‌రెడ్డిపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రసమయి బాలకిషన్ ఫైర్ అయ్యారు. సంజయ్‌పై కౌశిక్ రెడ్డి దాడి చేశారని ఆరోపిస్తున్నారని.. కానీ తనపై ఎవరూ దాడి చేయలేదని ఆయన చెప్పారన్నారు. అలాంటప్పుడు కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్‌రెడ్డి ఓ సైకోలా ప్రవర్తించారని మండిపడ్డారు. ఫిరాయింపులపై ముందు బీఆర్ఎస్‌ను ప్రశ్నించాలన్నారు. మొత్తంగా కాంగ్రెస్ నేతల వార్నింగ్‌లు, బీఆర్ఎస్ నేతల కౌంటర్లు.. రాజకీయంగా వేడిపుట్టిస్తున్నాయి. ఆదివారం ఏం జరిగిందంటే.. కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాలపై చర్చ జరుగుతున్న సమయంలో.. ఒక్కసారిగా ఎమ్మెల్యే సంజయ్ దగ్గరకు వెళ్లారు కౌశిక్ రెడ్డి. ఏ పార్టీ నీదంటూ నిలదీశారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆవేశంలో చేయి చేసుకున్నంత పనిచేశారు. పక్కనే ఉన్న వాళ్లంతా వారిని సముదాయించే ప్రయత్నం చేశారు అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఇరువుర్ని బయటకు తీసుకెళ్లారు.

# సంక్రాంతి సంబరాలు..

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటికి ప్రధాని మోదీ, మెగాస్టార్ చిరంజీవి..**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.. మూడు రోజుల సంక్రాంతి వేడుకల్లో భాగంగా.. భోగి మంటలతో పండుగ ప్రారంభమైంది.. పల్లెలతోపాటు.. పట్టణంలో ప్రజలు భోగి మంటలు వేసుకుని వేడుకలను మొదలు పెట్టారు. ప్రతి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. ఈ క్రమంలో సోమవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ నివాసంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ, మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా.. సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి.. వేడుకల్లో భాగంగా ఆయన ఇంటి ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. అతిథులకు రుచి చూపించేందుకు పలు రకాల సంప్రదాయ వంటకాలను సిద్ధం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో జరిగే సంక్రాంతి సంబరాల్లో టీవీ9 వైస్ చైర్మన్ జూపల్లి రాము రావు, రంజిత్ రావు, టీవీ9 హెూల్టైమ్ డైరెక్టర్ హేమంత్ శర్మ పాల్గొన్నారు. వారితోపాటు బీజేపీ అగ్రనేతలు, తెలుగు రాష్ట్రాల ఎంపీలు, ప్రముఖులు హాజరయ్యారు. ఇప్పటికే.. మెగాస్టార్ చిరంజీవి కిషన్ రెడ్డి ఇంట జరిగే సంక్రాంతి వేడుకల కోసం ఢిల్లీకి చేరుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు సైతం ఈ వేడుకల్లో పాల్గొననున్నారు.

# పండుగ వేళ కస్టమర్లకు అలర్ట్..

**ఆ రోజు కూడా బ్యాంకులకు సెలవే..**

**సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.. ఇప్పటికే.. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో అందరూ ఊర్లకు చేరుకుని సందడి చేస్తున్నారు.. అయితే.. బ్యాంకు హాలిడేస్ పై ఇప్పటికీ.. సందిగ్ధత కొనసాగుతోంది.. భోగి రోజున సెలవు లేదు.. మకర సంక్రాంతి రోజున బ్యాంకులకు సెలవు ఉంది..**

సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.. ఇప్పటికే.. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో అందరూ ఊర్లకు చేరుకుని సందడి చేస్తున్నారు..




అయితే.. బ్యాంకు హాలిడేస్ పై ఇప్పటికీ.. సందిగ్ధత కొనసాగుతోంది.. భోగి రోజున సెలవు లేదు.. మకర సంక్రాంతి రోజున బ్యాంకులకు సెలవు ఉంది.. అయితే.. కనుమ నాడు సెలవుపై క్లారిటీ వచ్చింది.. 15వ తేదీ కనుమ రోజు బ్యాంకులకు సెలవు ఇచ్చినట్లు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్స్, స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ కోరిక మేరకు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ కింద ఏపీ ప్రభుత్వం సెలవు ప్రకటించింది.. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసింది.. అయితే.. కనుమ నాడు.. తెలంగాణలో మాత్రం బ్యాంకులు యథావిధిగా కొనసాగుతాయి.. దీనిపై బ్యాంకర్ల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.. కాగా.. జనవరి 15న ఏపీలో బ్యాంకులకు సెలవు ప్రకటించిన నేపథ్యంలో కస్టమర్లు దానికి తగినట్లు బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకోవాలని బ్యాంకర్ల ప్రతినిధులు కోరుతున్నారు.. ఆ తర్వాత మరుసటి రోజు అంటే.. గురువారం బ్యాంకులు యథావిధిగా తెరుచుకోనున్నాయి..



## ఆహ్వాన పత్రికల్లో మాకు

# చోటు లేదా...!

**దళితులపై చిన్న చూపు చూస్తున్న అగ్రవర్ణాల..!**

**ఆవేదన వ్యక్తం చేస్తున్న సీనియర్ నాయకుడు బాలరాజు**



**పామిడి జనవరి 13 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కొండాపురం గ్రామ సమీపంలో విశాల్ ఫెర్రర్ వికలాంగుల భవనం ప్రారంభోత్సవం ఈనెల 21వ తారీకు ప్రారంభించాలన్నారు. ఆహ్వాన పత్రికలో మాజీ ఎంపీటీసీ లక్ష్మీదేవి పేరుతో సహా మరికొందరి పేర్లుకూడ లేవని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పట్టణ ఉపాధ్యక్షుడు బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మాజీ ఎంపీటీసీ దగ్గరికి వెళ్లి మీరు పేర్లు వేసుకున్నారు, మేము దళితులమని మా పేర్లు లేవు కదా ఎందుకు మా పైన మీకు అంత కక్ష సాధింపు




మీమాదిరిగ మేము కూడా కష్టపడ్డాము ఎందుకు అంత నికు చిన్న చూపు దళితులు అంటే గతంలో కూడా నువ్వు చాలా దళితులని అవమానిచావు పార్టీ కోసం పని చేయకుండా ఉన్నారు. ఇదే గుమ్మనూరు జయరామ్ టికెట్ కేటాయించినప్పుడు నాకు అవసరం లేదు టికెట్టు వస్తే పనిచేస్తామని మాకే చెప్పావు మేము మాత్రం ఏమాత్రం వెనకడుగు వేయకుండా గుమ్మనూరు జయరాం పేరు ప్రకటిస్తేనే రాజ్యాంగ ప్రదాత డా.అంబేద్కర్ విగ్రహం దగ్గర టపాకాయలు పేల్చాము నీ మాదిరి మేము కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని బిల్లులు చేయించుకోలేదు కేవలం మేము తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పంటినుండి పార్టీలో ఉన్నాము. ఎందుకు నీకు అంత చిన్న చూపు మాతోపాటు మరికొందరి మాజీ ఎంపీటీసీ పేర్లు కూడా వేయకుండా ఉన్నావు. నీపై త్వరలో రాష్ట్ర అధ్యక్షునికే ఫిర్యాదు చేస్తాం ఇక్కడ ఉన్నవారు ఇద్దరు తప్ప అందరూ మాజీ వాళ్ల పేర్లే ఉన్నాయి. మా పేర్లు ఎందుకు లేవు మీకు దమ్ముంటే ఎవరినైనా పదిమంది కార్యకర్తలను పిలుచుకొని న్యాయం చేశామని చెప్పండి మేము మాత్రం మా ప్రాణం ఉన్నంతవరకు ఏ పార్టీలోకి వెళ్లకుండా కేవలం తెలుగుదేశం పార్టీలోనే ఉంటాం. పార్టీ కోసం పని చేయకుండా వారి పేర్లు కూడా ఆహ్వాన పత్రికలో ప్రచురించారు నీకు కేవలం కష్టపడే వారిపై కక్ష సాధింపు చేస్తున్నావ్ గత పది రోజులు నుంచి ఇష్టనుసారంగ మీకు ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అంతా మా ఇష్టం అనేందుకు ఇది మీ కుటుంబం పార్టీ కాదు ఇది కేవలం తెలుగుదేశం పార్టీ అంటే కార్యకర్తల పార్టీ అని గుర్తు చేశారు. ఎప్పుడైనా సమావేశాలు జరిగితే అక్కడే మిమ్మల్ని నిలదీస్తాం పార్టీ కోసం పని చేస్తాం అడిగే హక్కు మాకుంది ఇలాంటివి మరొక సారి పురగతం అయితే తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలుగుదేశం పార్టీ నాయకుడు బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో నీ గురించి ఎమ్మెల్యే గుమ్మునురు జయరాం కుటుంబానికి కచ్చితంగా తెలియజేస్తామని బాలరాజు తెలియజేశారు.

## వైకాపా కార్యాలయంలో అంగరంగ వైభవంగా

# భోగి పండుగ వేడుకలు

**భోగిమంటల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ వన్ కాగితలని దహనం**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 13 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైకాపా ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తన్నీరు నాగేశ్వరరావు,ఈ సందర్భంగా మాట్లాడుతూ.సాంప్రదాయంగా భోగిమంటలతోటి సంక్రాంతి వేడుకలు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరుపుకోవడం జరిగింది అని, అన్నీ మతాల పండగలను కూడా నిర్వహించి జాతి సమగ్రత ను పెంచాలని సూచించారు, కుల మతాలకు అతీతంగా సంప్రదాయ వేషధారణ లో పంచె కట్టుకుని, వేషాలతో పల్లెటూరి వాతారణం తో ప్రతిబింబించింది, రైతులు జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని, ఈ పండుగ సుఖశాంతులతోటి అందరూ వర్ధిల్లాలని కోరుకుంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ వన్ ని భోగిమంటల్లో దహనం,అలాగే రాజకీయ దురుద్దేశంతో పేపర్ల మీద పేరు మార్చవచ్చునేమో గానీ పేద ప్రజల గుండెల్లో ఉన్న వైఎస్ జగన్మోహన్రెడ్డి పేరును మాత్రం మార్చలేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వర రావు గారు అన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు తన పాలనలో నవ రత్నాలలో ఒకటిగా రాష్ట్రంలో 17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటుచేసి, 33 లక్షల మందికి ఒకేసారి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. ఆ కాలనీలలో అర్బన్ హెల్త్ సెంటర్లు, స్కూళ్లు, రోడ్లు, పార్కులు, వీధిలైట్లు, తాగునీటి సౌకర్యాలు కూడా ఏర్పాటుచేసి ఏకంగా ఊళ్లోనే నిర్మించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం దానిని జీర్ణించుకోలేక ఆ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పించకుండా ఉండటమే కాకుండా, ఇప్పుడు జగనన్న కాలనీల పేర్లు మార్చి పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ అని జీవో తీసుకు రావడం బాధాకరమన్నారు. ఇది ఎవరో కన్న బిడ్డకు పేరు పెట్టడంలా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ జీవోను వెంటనే వెనక్కు తీసుకోవాలని, ఇప్పటికైనా జీవోని రద్దు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, మన్నెప్పారావు, బిఎస్ఎన్ఎల్ రామారావు, ఉపేందర్ రెడ్డి, వినోద్ కుమార్, గోగుల వెంకయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సామూహిక భోగిపండ్లు

**శ్రీశైలం (దేవస్థానం) జనవరి 13 సూర్య న్యూస్** భోగిపండుగను పురస్కరించుకుని సోమవారం రోజున దేవస్థానం సామూహిక భోగిపండ్ల కార్యక్రమాన్ని నిర్వహించింది.అయిదు సంవత్సరాల వయస్సు వరకు గల చిన్న పిల్లలకు ఈ భోగింపండ్లు వేయబడ్డాయి. సోమవారం 100 మందికి పైగా చిన్నారులకు ఈ భోగిపండ్లను వేయడం జరిగింది.స్థానికులతో పాటు గుంటూరు, హైదరాబాద్, తణుకు తదితర ప్రదేశాల నుంచి వచ్చిన యాత్రికుల చిన్నారులకు కూడా భోగిపండ్లను పోయడం జరిగింది.ఈ భోగిపండ్ల కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, స్థానాచార్యులు (అధ్యాపక) సీనియర్ వేదపండితులు, పలు అర్చకస్వాములు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ గొబ్బెమ్మలు, గొబ్బిపాటలు, హరిదాసులు, చలిమంటలు మొదలైన వేడుకలతో సంక్రాంతి పండుగ తెలుగు సంప్రదాయాలతో ఎంతగానో ముడిపడి ఉందన్నారు.ఈ సంక్రాంతి పండుగరోజులలో భోగి మొదటిరోజు అన్నారు. భోగి అనే పదానికి భోగము అనే అర్థాన్ని పండితులు పేర్కొన్నారని చెప్పారు. భోగినాడు ఆచరించే సంప్రదాయంలో చిన్నారులకు భోగిపండ్లను



పోయడం అనేది ఒక ప్రధాన సంప్రదాయంగా వస్తోందన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఆలయప్రాంగణంలో జరుపుకుంటున్న ఈ చిన్నారులందరూ ఎంతో అదృష్టవంతులని తెలిపారు. చిన్నారులందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల కృపాకటాక్షాలు ఎల్లవేళలా లభిస్తుండాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ చిన్నారులకు దేగుపండ్లు పోయడంలో పలు వైజ్ఞానిక అంశాలు కూడా యిమిడి ఉన్నాయన్నారు.కాగా కార్యక్రమములో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని పఠించారు. తరువాత సంప్రదాయాన్ని అనుసరించి గణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారపూజలు నిర్వహించబడ్డాయి. పూజాదికాల తరువాత రేగుపండ్లను, చిన్న చిన్న చెరుకుముక్కలు, పూలరేకులతో కలిపి పిల్లల తలచుట్టూ మూడుసార్లు తిప్పి ఈ భోగిపండ్లను పిల్లలపై వేయడం జరిగింది.ఈ భోగిపండ్లను వేయడం వలన పిల్లలకు పీడలు తొలగి, దృష్టిదోషాలు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని చెప్పబడుతోంది.ఇంకా ఈ భోగింపడ్ల గురించి ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయి. తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది, పిల్లలపై భోగిపండ్లను వేయడం వలన బ్రహ్మరంధ్రం ప్రేరేపించబడుతుందని, దాంతో మెదడు ఉత్తేజాన్ని పొంది పిల్లలలో జ్ఞానశక్తి పెరుగుతుందని కూడా చెబుతారు.

## ప్రత్యేక అలంకరణలో భోగేశ్వరుడు

**పామిడి జనవరి 13 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో మూలవిరాట్ని సోమవారం ప్రత్యేక అలంకరణ చేసారు అనంతరం



ఆలయ ప్రధాన అర్చకుడు రామేశ్వర స్వామి ఈవో కిష్టయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మండలం పట్టణంలో ఉన్నటువంటి శివ స్వాములు అందరూ వందలాదిమంది మాల ధరించారు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. సోమవారం భక్తాదుల ఆధ్వర్యంలో బజన గానామృతంతో ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ టు పెద్ద ఎత్తున కీర్తనలు చేశారు ఇక్కడ ఉన్నటువంటి భోగేశ్వర



స్వామి దేవాలయం అంటే చరిత్ర గలదు అందుకోసమే ఇక్కడ వారిని దర్శించుకునేందుకు పలు రాష్ట్రాల నుంచి కూడా వస్తుండటం చాలా సంతోషంగా ఉందని ప్రధానార్చకుడు తెలియజేశారు.

## కర్నూలు జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.మురళీకృష్ణ**

**కర్నూలు బ్యూరో జనవరి 13 సూర్య న్యూస్:** జిల్లా ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు,పార్టీ అభిమానులకు,అధికారులకు మరియు శ్రేయోభిలాషులకు కర్నూలు



జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు పి.మురళీకృష్ణ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంటలు సంక్రాంతికి ఇంటికి వచ్చి ప్రతి ఇల్లు ధాన్యపు రాశులతో కళకళలాడుతుంటాయని, ఇంటి ముంగిళ్ళలో ముత్యాల ముగ్గులు, గుమ్మడి పూల గొబ్బెమ్మలు, గడప గడపకు పసుపు రాసి కుంకుమతో అలంకారాలు, మామిడి తోరణాలు, కొత్త అల్లుళ్ళు,కొత్త కోడళ్ళు, బంధు మిత్రులకు స్వాగతాలు, భోగిమంటల భగ భగలు, చెడును దహనం చేసి, మంచిని కోరుకొనే పండుగ భోగ భాగ్యాల పండుగ సంక్రాంతి పండుగ నూతన సంవత్సరంలో మొదటి పండుగ అని హిందువులకు అతి ముఖ్యమైన పండుగ అని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే ఈ సంక్రాంతి మాత్రమే కాకుండా ఈ సంవత్సరం మొత్తం కూడా రైతులకు మంచి జరగాలని వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కూడా రావాలని ఇందుకు ప్రభుత్వం తమ వంతుగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు

# ప్రతీక సంక్రాంతి ఎమ్మెల్యే కాకర్ల

**అందరికీ సకల శుభాలు కలగాలి**

**నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



**ఉదయగిరి జనవరి 13సూర్య న్యూస్** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజక వర్గ ప్రజలందరూ ఆనందో త్సాహాలతో జరుపుకోవాలని, నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి సకల శుభాలు అందించాలని ఉదయగిరి శాసనసభ్యులు ప్రియతమ నాయకులు కాకర్ల సురేష్ ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,బోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాలని, రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్న ఎమ్మెల్యే ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరిపై, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ భగవంతుని ఆశిస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## నంద్యాల నియోజకవర్గ వార్డు ప్రజలకు

# సంక్రాంతి శుభాకాంక్షలు

**19 వార్డ్ ఇంచార్జ్ కోడూరు జగదీష్**

**నంద్యాల జనవరి13 సూర్య న్యూస్** జిల్లా ప్రజలకు టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు,పార్టీ అభిమానులకు,అధికారులకు మరియు శ్రేయోభిలాషులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామాలలో రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంటలు సంక్రాంతికి ఇంటికి వచ్చి ప్రతి ఇల్లు ధాన్యపు రాశులతో కళకళలాడుతుంటాయని, ఇంటి ముంగిళ్ళలో ముత్యాల ముగ్గులు, గుమ్మడి పూల గొబ్బెమ్మలు, గడప గడపకు పసుపు రాసి కుంకుమతో అలంకారాలు, మామిడి తోరణాలు, కొత్త అల్లుళ్ళు,కొత్త కోడళ్ళు, బంధు మిత్రులకు



స్వాగతాలు, భోగిమంటల భగ భగలు, చెడును దహనం చేసి, మంచిని కోరుకొనే పండుగ భోగ భాగ్యాల పండుగ సంక్రాంతి పండుగ నూతన సంవత్సరంలో మొదటి పండుగ అని హిందువులకు అతి ముఖ్యమైన పండుగ అని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# అవగాహన రాహిత్యమే విమర్శలకు కారణం

**నన్ను,పార్టీని విమర్శించే స్థాయి వారిది కాదు**

**పునరావృతమైతే సహించేది లేదు - సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**

**మహబూబాబాద్ జనవరి 13 సూర్య న్యూస్:** మండలంలో గత కొన్ని రోజులుగా పార్టీ పేరు చెప్పుకొని, నేతలం అని చెప్పుకుంటూ పార్టీ పరువును తీయడమే కాకుండా సంబంధం లేని విషయంలో నన్ను విమర్శించడం అవగాహన రాహిత్యమేనని బయ్యారం సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి అన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై విలేకరుల సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులుగా మండలంలోని బాలాజీ పేట అంశంపై మూల మధుకర్ రెడ్డి స్పందిస్తూ బాలాజీ పేటలో డ్వాక్రాకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై కాంగ్రెస్ పార్టీని లాగవద్దనీ,గ్రామంలో డ్వాక్రా, స్త్రీ నిధి





ఆర్థిక లావాదేవీలపై కాంగ్రెస్ పార్టీపై , నాపై విమర్శలు చేయడం విడ్డూరమని, తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించక తప్పదని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే వారు అక్కడే పరిష్కరించుకోవాలని, దానిని పార్టీకి అనువదించవద్దని సూచించారు. విమర్శలకు ఓ హద్దు ఉంటుందని నేను మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా మంత్రులు, ఎమ్మెల్యేల సహకారం తీసుకొని ఎంత వీలైతే అంత మండలానికి నిధులు కానీ అభివృద్ధి కార్యక్రమాలు కానీ తీసుకొస్తున్నానని తెలిపారు. అవకాశ వాదంతో పార్టీలు మారినంత మాత్రాన సరిపోదని ఆ వ్యక్తులు ఆ గ్రామానికి ఎంత వరకు ఆ గ్రామ అభివృద్ధికి ఏమి చేశారన్నదే ముఖ్యమని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందని, అధికారులు చేయవలసిన చర్యలు ఆ ప్రాంత సమస్యలపై చేస్తున్నారని, తప్పులు పొరపాట్లు చేస్తే సరిదిద్దు కోవచ్చని కానీ ఇదే అదునని చూసి ఎదుటి వారి మీద బురద చలితే సహించరని అన్నారు. వీలైనంత వరకు మండలంలోని ఆయా గ్రామాలలో సమస్యలు వస్తే అక్కడే సమస్యలకు పరిష్కారం చూపగలిగే శక్తి, వ్యక్తిత్వం ఉండాలని అది వదిలి పెట్టి ఆ సమస్యలపై సంబంధం లేని నాపై విమర్శలు చేసే స్థాయి వారికి లేదని, ఇదే పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏదో ఒక సాకును అడ్డం పెట్టుకొని సమస్యను సృష్టించే వారిని పార్టీ ఉపేక్షించదని, క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకనైనా వారి విధానాలు మారకపోతే ప్రజలలో వ్యతిరేకత తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,భూక్య ప్రవీణ్ నాయక్, వెంకటపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 14 జనవరి, 2025

# పిఎంఏ కు పూర్వ వైభవం తీసుకొస్తాం

**పులివెందుల మొబైల్ షాప్స్ యజమానులు**

**పులివెందుల జనవరి13 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో పులివెందుల మొబైల్ షాప్స్ అసోసియేషన్ (పిఎంఏ) సభ్యులు సమావేశం



నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో పట్టణం లోని మొబైల్ షాప్ యజమానులు అందరూ కలిసి మనకంటూ ఒక యూనియన్ ఉండాలనే సదుద్దేశంతో అందరి సహకారంతో విధివిధానాలను రూపొందించి పులివెందుల మొబైల్ షాప్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కొద్ది రోజులు అనుకున్న విధంగానే ఐకమత్యంతో కొనసాగిన (పిఎంఏ) అటు తర్వాత ఎవరికి వారుగా వ్యాపారాలు నిర్వహించడంతో వ్యాపారాలు మందగించి నష్టాల బాటలో కొనసాగుతుండడంతో పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో సమావేశమైన మొబైల్ షాప్స్ యజమానులు పులివెందుల మొబైల్ అసోసియేషన్ కు తిరిగి పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు. తదుపరి జరగబోయే సమావేశంలో నూతన విధివిధానాలను రూపొందించి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేసి మొబైల్ షాప్స్ వ్యాపార అభివృద్ధికి బాటలు వేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ మొబైల్ షాప్ యాజమానులు పాల్గొన్నారు.

# కరెంట్ బిల్లులను దగ్ధం చేసిన సిపిఎం నాయకులు

**దేవనకొండ జనవరి 13 సూర్య న్యూస్:** ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వీరశేఖర్



హెచ్చరించారు.దేవనకొండ గ్రామంలో భోగిమంటల్లో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు పెంచిన సందర్భంగా బాదుడే బాదుడు అని పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టి విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు బిగిస్తే ధ్వంసం చేయండి అని పిలుపునిచ్చిన టిడిపి, జనసేన పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల పైన కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో రూ 15 వేల కోట్లు భారాలు మోపుతున్నారని వారు ఆరోపించారు. రైతు బోర్లకు, గఅహాలకు, షాపులకు స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలకు ఉరితాడు బిగించబోతున్నారని ఆరోపించారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట సంక్రాంతి

**జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల జనవరి 13సూర్య న్యూస్** సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ పేర్కొన్నారు.సంక్రాంతి పండుగను








పురస్కరించుకొని సోమవారం పార్టీ కార్యాలయం నందు నంద్యాల. పట్టణంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలు వార్డుల్లో చెందిన మహిళలు ముగ్గుల పోటీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సంక్రాంతి పండుగ ప్రతిబింజేలా గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసుల కథలు,చెరుకు గడలు, పాలపొంగులు,గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు వేశారు,ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ పండుగ సంక్రాంతి పండుగ అని వివరించారు. చేతికందిన పంటలు ఇంటికి చేరిన వేళ సిరి సంపాదాలతో కళ కళలాడే పండుగే మకర సంక్రాంతి అన్నారు. పిల్లల గాలిపటాలు,మహిళల రంగువల్లులు, పశు వుల పండగను ఘనంగానిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గెలుపొందినమహిళలకు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు.

# యువత చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యమివ్వాలి

**జనసేన నేత ఉదయభాను**

**జగ్గయ్యపేట జనవరి13 సూర్య న్యూస్** పట్టణంలోని శాంతినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్ అండ్ ప్లే వారి బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని సోమవారం ఎన్టీఆర్



జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.షేర్ మొహమ్మద్ పేటకు చెందిన కార్తీక్, నరేష్, పూర్ణ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల వల్ల దేహదారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని అన్నారు.

## సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక...

# క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి

**గుంతకల్లు జనవరి 13 సూర్య న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేసే కీలక పాత్ర జర్నలిస్టులని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి నేషనల్ సెక్రటరీ మరియు స్టేట్ ప్రెసిడెంట్ బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక గుంతకల్లు కృష్ణారెడ్డి తన ఆఫీసులో సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను జోనల్ కన్వీనర్ గుమ్మనూరు నాగార్జున, పట్టణ అధ్యక్షులు బి వెంకటేష్ చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రికకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ మహబూబ్ బాషా, బోయ మురళీకృష్ణ, నూర్ మహమ్మద్, మనోహర్, సంజీవ రాయుడు , సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక గుంతకల్లు ఆర్సి ఇంచార్జ్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ అందరిలో

# కొత్త వెలుగులు, ఆనందం నింపాలి

**- ఎస్ఐ బాల నరసింహులు**

**హొళగుంద జనవరి 13 సూర్య న్యూస్:** సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని హొళగుంద ఎస్ఐ.బాల నరసింహులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బందికి, మండలంలోని పలు గ్రామాల ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,పాత్రికేయ మిత్రుల కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పండుగ పూట పండుగ పేరుతో నూతన



సంవత్సర వేడుకల పేరుతో ఫోన్ లో ఏవైనా బంపర్ ఆఫర్లని, ఉచిత రీఛార్జి ఆఫర్లంటూ వచ్చే ఆఫర్లకు ఏ ఒక్కరూ స్పందించరాదని ప్రజలు అలాంటి ఆఫర్లు ఉచ్చులో పడి ఆన్లైన్ మోసాల నుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే ఇలాంటి మోసాలు జరిగితే సైబర్ క్రైమ్ ను బాదితులు ఆశ్రయించాలన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్సై మహబూబ్ బాషా, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ

# ఒత్తిడిని తగ్గిస్తాయి

**హొళగుంద జనవరి 13 సూర్య న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయని అందుకే ప్రతి ఒక్కరూ మానసిక ఉల్లాసం కోసం ఏదో ఒక క్రీడలలో భాగస్వాములు కావాలని ఎల్లార్తి వాల్మీకి అర్జున్ అన్నారు. ఈ





సందర్భంగా సోమవారం హొళగుంద ఉన్నత పాఠశాల మైదానంలో హొలగుంద ప్రీమియర్ లీగ్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్, ఉన్నత పాఠశాల చైర్మన్ ద్వారకనాథాచారి,వైస్ చైర్మన్ వరాల వీరేష్, జనసేన అశోక్, తెదేపా నాయకులు కాకి సీతప్ప, తిక్క స్వామి, పెద్దహ్యాట వీరేష్, సిబిఎన్ ఆర్మీ యూత్ లీడర్ మోయిాన్, కానిస్టేబుల్ షేక్షావలి, రామ్మోహన్, జర్నలి స్టు తాహేర్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన నాయకులు పాల్గొన్నారు. అనంతరం క్రికెట్ ఆటలో భాగంగా బ్యాటుతో బంతిని కొట్టి నాయకులు ఆటను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అంతేకాకుండా క్రికెట్ ఆటల పోటీల్లో అందరూ సోదరభావంతో ఆడాలని ఎవరు గెలిచినా ఎవరు ఓడిన అందరూ సమానంగా ఐకమత్యంతో ఉండి రాష్ట్రస్థాయిలో కూడా మన హొలగుంద యువకులు ఆటల్లో పోటీపడి ఉన్నత స్థాయికి ఎదగాలని మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శాలిఅమాన్, హెచ్ గౌస్, వారిస్,అబ్రు, ఎస్ఎఫ్ఐ మల్లికార్జున, వరాల మల్లయ్య, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న సత్యసాయి జిల్లా

# బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్

**గోరంట్ల జనవరి 13 సూర్య న్యూస్** ధర్మవరం శాసనసభ సభ్యులు రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి ఉత్సవాలు భాగంగా కాలేజీ గ్రౌండ్లో సంస్కృతి కార్యక్రమాలు ముగ్గుల పోటీలు కబడ్డీ పోటీలు సాంప్రదాయబద్ధంగా ఎడ్లబండ్లు ప్రదర్శన నిర్వహించారు, ఈ సందర్భంగా సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ సత్య సాయి



జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జిఎం శేఖర్ మరియు బిజెపి నాయకులు ధర్మవరం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అలాగే ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహించారు, ఈ కార్య క్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ,బొట్టు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు,తెదేపా కార్యకర్తలకు...

# మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**ఆలూరు నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు జనవరి 13సూర్య న్యూస్** నియోజకవర్గంలోని ఆరు మండలాల తెదేపా కార్యకర్తలకు ప్రజలకుభోగి, సంక్రాంతి, కనుమ పండగల సందర్భంగా పండుగను ఎంతో ఆనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి మంటలతో పాతవాటిని వదిలిపెట్టి, కొత్త ఆశలను ఆహ్వానిస్తూ, సంక్రాంతి రోజు సూర్యభగవానుడి కృపతో కృషి ఫలితాలను ఆస్వాదిస్తూ, కనుమ రోజున పశువులకు ఆరాధన చేయడం ద్వారా మన పంటలకు, జీవనానికి శుభం కలుగుతుందని విశ్వసిస్తూ



పండగను ఎంతో ఘనంగా నియోజకవర్గ ప్రజలు జరుపుకోవాలని , అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాల తెదేపా కార్యకర్తలకు, ప్రజలకు ముఖ్య నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి తదితరులకు ఆయన సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా ముఖ్యంగా రైతన్నలకు చేయూతగా తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఈ సంక్రాంతి పర్వదినాన రైతన్నలు సైతం లాభదాయకమైన పంటలతో, అధిక దిగుబడులతోపాటు వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వారికి సమకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు.

# భోగి మంటల్లో కరెంట్ బిల్లులు దహనం

**గోరంట్ల జనవరి 13 సూర్య న్యూస్** పేదలపై విద్యుత్ చార్జీలు భారాన్ని తగ్గించాలని భోగి పండుగ సందర్భంగా గోరంట్ల పట్టణ కేంద్రంలోని వినాయక్ నగర్ నందు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా



కమిటీ సభ్యులు స్వర్ణలత మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యుత్ బిల్లులు పెంచం , పెంచిన చార్జీలు తగ్గిస్తాము , నాణ్యమైన విద్యుత్ ఇస్తామని రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి కరెంట్ బిల్లులు చూస్తుంటే బతుకులు బగ్గుమంటున్నాయని బాధ పడ్డారు. ప్రభుత్వ విధానం చూస్తుంటే సూపర్ సిక్స్ పథకాలు అమలు పట్ల కూడా రాష్ట్ర ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నేత్రావతి , గీతమ్మ , విజయమ్మ , కిష్టప్ప , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సన్మానం

**గుంతకల్లు జనవరి 13 సూర్య న్యూస్ :** అనంతపురం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో 22-01-2025 తేదీ నుండి జరిగే జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు బి.ఆర్.కె సంస్థ కార్యాలయం నందు సన్మానం చేయడం జరిగింది. 2024 విజయవాడలో జరిగిన 68 వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో వజ్రకరూరు మండలం కొనకొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం.నందిని అండర్ 19 బాలికల క్యాటగిరీలో బంగారు పథకము సాధించి నేషనల్ సైక్లింగ్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది. అలాగే గడేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లవన్ కుమార్ అండర్ 19 బాలురు కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించి నేషనల్ సైక్లింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.వీరికి అనంతపురం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సోమశేఖర్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్



అసోసియేషన్ కార్యదర్శి పాండురంగ, సైక్లింగ్ అసోసియేషన్ ఫౌండర్ మల్లికార్జున, ఎం.ఈ.ఓ, ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి , నారాయణ రెడ్డి , శ్రీనివాసులు, పుండరీకాక్ష ,ఫిజికల్ డైరెక్టర్స్ అయూబ్ ఖాన్ , సత్యనారాయణ, ఉపాధ్యాయులు మల్లికార్జున, శంకర్ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

సూర్య



## సంక్రాంతి పండుగ అందరిలో...

# కొత్త వెలుగులు,ఆనందం నింపాలి

**38వవార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు**

**నంద్యాల జనవరి 13 సూర్య న్యూస్** సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, ఆనందం నింపాలని 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు



ఆకాంక్షించారు,ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గ టీడీపీ నాయకులకు 38వ వార్డు ప్రజలందరికీ వార్డుప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాత్రికయమిత్రులకుసంక్రాంతిశుభాకాంక్షలు, తెలిపారు ,గ్రామాలలో రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంటలు సంక్రాంతికి ఇంటికి వచ్చిప్రతి ఇల్లుధాన్యపురాశులతోకళకళలాడుతుంటాయని, ఇంటి ముంగిళ్ళలో ముత్యాల ముగ్గులు, గుమ్మడి పూల గొబ్బెమ్మలు, గడప గడపకు పసుపు రాసి కుంకుమతో అలంకారాలు, మామిడి తోరణాలు, కొత్త అల్లుళ్లు,కొత్త కోడళ్ళు, బంధు మిత్రులకు స్వాగతాలు, భోగిమంటల భగ భగలు, చెడును దహనం చేసి, మంచిని కోరుకొనే పండుగ భోగ భాగ్యాల పండుగ సంక్రాంతి పండుగ నూతన సంవత్సరంలో మొదటి పండుగ అని హిందువులకు అతి ముఖ్యమైన పండుగ అని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందన గొల్ల గోవిందరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బి.విరుపాక్షి సోదరుడు బి.శ్రీరాములు

**హొళగుంద జనవరి 13సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక బళ్ళారి రోడ్డు వద్ద రైస్ మిల్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముద్దటమాగి



గోవిందరెడ్డి (45) మృతదేహాన్ని సోమవారం ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బిరుపాక్షి సోదరుడు బి. శ్రీరాములు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదటమాగి వైకాపా నాయకులు వెంకటేష్,రఘు, గాదిలింగ,లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

**నేషనల్ హైవే రోడ్డు పక్కనే కోడి పందాలు అసాంఘిక కార్యకలాపాలు**

# కన్నెత్తి చూడని అధికారులు..!

**హింసాత్మకమైన కోడి పందాల బరులు ఏర్పాటు చేసి పేకాట, బిళ్ళ, ఆటలు,**

**ఏటునుండి వచ్చిన ఆచారం వీటిపై అధికారుల నిఘా ఎక్కడ**

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు తుంగలో తొక్కిన అధికారులు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 13 సూర్య న్యూస్** మైలవరం ప్రాంతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా, హింసాత్మకమైన కోడి పందాల ఏర్పాటు, కన్నెత్తి చూడలేని పరిస్థితుల్లో ఉన్న



అధికార యంత్రాంగం, పలుమర్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కోడి పందాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని అని అధికారులకు ఆదేశాలు జారీచేసిన, ఉన్నత అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. పలుచోట్ల పదునైన కత్తులు కట్టి హింసతో కోడి పందాలు, పేకాట, మూడు ముక్కలాట, లోనా బైటా, కాయిరాజ కాయి, లాంటి ఆటల కోసం బరులు గుడారాలు ఏర్పాటు చేసి సంక్రాంతి మూడు రోజులు బహిరంగంగానే అడిస్తున్నటు తెలుస్తోంది. కాని ప్రతి యేటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కోడి పందాల బరులను పోలీసులు ధ్వంసం చేస్తున్నారు.నామకార్థంగానే కోడిపందాల బాలులను ధ్వంసం చేశారు అనే మాటలు వినిపిస్తున్నాయి. మరో వైపు అసంఘిక కార్యకలాపాలతో పాటు ఒకరిపై ఒకరు నేట్టుకోవడం కొట్టుకోవడం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇది ఎలానే జరిగితే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది అని పలువురు ఆరోపస్తున్న పరిస్థితి. అసంఘిక కార్యకలాపాల కోసం ఏర్పాటుచేసిన, డ్రోన్లు సైతం పడుకోపెట్టి అధికారులు.. మైలవరం లో జరుగుతున్న హింసాతమైన కోడిపందాలపై ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల

**ఆడపడుచులకు అండగా ఉంటా ఉద్యోగ కల్పనే మా ధ్యేయం**

**గంజాయి మహమ్మారిని తరిమికొడదాం**

**గంజాయి నిర్మూలనకు అందరం కలిసికట్టుగా పని చేద్దాం**


**ఉదయగిరి జనవరి 13 సూర్య న్యూస్** జలదంకి మండల కేంద్రంలో హైస్కూల్ ప్రాంగణం నందు ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా



జరిగాయి.ఈ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని ఆడపడుచులకు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఆడపడుచులకు అండగా ఎల్లప్పుడు మన ప్రభుత్వం పని చేస్తుందని, వారి ఉద్యోగుల కల్పనకు కృషి చేస్తున్నామని, నియోజకవర్గంలోని యువత అంతా గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి దానిని తరిమి కొడదామని, అందరం కలిసికట్టుగా పనిచేసి గంజాయి నిర్మూలనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జలదంకి మండల కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం, నూతన వస్త్రాలు పంపిణీ

**జగ్గయ్యపేట జనవరి13 సూర్య న్యూస్** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్లపాటి లక్ష్మి స్రవంతి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు,




నిరు పేద మహిళలకు సోమవారం పౌష్టికాహారాన్ని అందజేసినట్లుగా ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు.ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించి చిన్నారులకు నూతన వస్త్రాలను అందచేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరావు, రుక్మిణి ,శ్రేయస్సు సిబ్బంది లక్ష్మీ తిరుపతమ్మ, విజయకుమారి , ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తను కాపాడే నాయకుడే లేడా..! పాతవారికి పెత్తనాలు అంట..!

**దిక్కుతోచని పరిస్థితుల్లో టిడిపి కార్యకర్తలు..?**

**పామిడి జనవరి 13 సూర్య న్యూస్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అవినీతిని ఎదుర్కోవడానికి నందమూరి తారక రామారావు కార్యకర్తల కోసం అభిమానుల కోసం 1982లో స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముకని నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నోసార్లు సభల్లో తెలియజేశారు దీనికి విరుద్ధంగా అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో కష్టపడిన కార్యకర్తకు అన్యాయం జరుగుతుందని టిడిపి సీనియర్ కార్యకర్తలు నందమూరి తారక రామారావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వివరాల్లోకి వెళితే గతంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ దగ్గర పని చేసిన వారు అటు జితేందర్ గౌడ్ కి ఇటు కార్యకర్తలకు మోసం చేసి కేవలం వారి స్వార్థాల కోసం లబ్ధి చేకూర్చుకొని సొంత ప్రయోజనాలు చేకూర్చుకున్నారన్ని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. మరల గుంతకల్ నియోజకవర్గం గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే ఎలాగైనా కల్పించాలని బీసీ ఎస్సీ అన్ని వర్గాల వారు కంకణం కట్టుకొని పనిచేస్తే కొంతమంది స్వార్థపరులు వారికి గుర్తింపు లేకుండా అటు గుమ్మనూరు జయరాం కి ఇటు పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ కి లేనిపోని మాటలు చెప్పి కష్టపడిన వారిని ఎక్కడ గుర్తింపు లేకుండా చేసారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో పనిచేసిన ఆ నలుగురు నాయకులు నలుగురు మాత్రం చెప్పడం వ్యవహరించడం పై కార్యకర్తల ఆవేదన గురవుతున్నారు గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే టికెట్ ప్రకటించినప్పుడు మాత్రం ఆ నలుగురు మాకేం సంబంధం అన్నట్టు గుసగుసలాడారూ ఇప్పుడు మాత్రం మరల మాకే పిత్తనాలు వచ్చాయని గత పది రోజుల నుంచి కార్యకర్తలను అయోమయంలో పడేశారు గతంలో టికెట్ రాకున్నప్పుడు పనిచేసిన వారు పక్కన పెట్టేసి ఇప్పుడు మరల పాతవారికి పెత్తనాలు ఇవ్వడం చాలా ఇబ్బందికరంగా ఉందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అవినీతిలో ఒక నాయకుడు ఎకంగ ఒక అవినీతి సామ్రాజ్యాన్ని స్థాపించుకొని రెండు ఎకరాలు పట్టా తీసుకొని 20 ఎకరాలు భూకబ్జా చేసిన నాయకుడు నేనే లీడర్ అని చెప్పుకోవడం వారికి సిగ్గుచేటు అన్నారు ఆ నాయకుడు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న కుటుంబ వారితో చేయగలిపి పనులన్నీ చకచగా



చేయించుకుని నాకేం సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తారు ఏ పని కావాలన్నా ఏ పదవి కావాలన్నా గతంలో ఆర్ జితేంద్ర గౌడ్ దగ్గర మాయ మాటలు చెప్పి పదవులు తెచ్చుకున్నారు ఇంకొక నాయకుడు ఏకంగా పార్టీ నాదే జరుగుతుందంటున్నారు కనీసం ఆ నాయకుడి వెనుక పదిమంది కార్యకర్తలు కూడా రాకుండా ఉండటం ఆయన విజ్ఞతకే వదిలేస్తాం అంటున్నారు ఇంకొక నాయకుడు అయితే ఏకంగా నేను బీసీ నాయకులను అంతా తెలుసు అంటారు కానీ ఆ ఐదుగురు మాత్రం భూకబ్జాలు చేసేదాంట్లో ప్రతిపక్ష నాయకుడు కొడుకుతో చేయికలిపి ఏకంగా కొన్ని రోజులు తెలుగుదేశం పార్టీకి దూరంగా ఉంటూ ప్రతిపక్ష నాయకులతో తిరుగుతూ వారి సొంత ప్రయత్నాలు చేసుకున్నారు మరలా ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అంతా మాదే జరగాలి అన్నట్టు వ్యవహరిస్తున్నారు ఏది ఏమైనా ఇలాంటి వారిని పక్కన పెడితే గుమ్మనూరు జయరాం కి మంచి పేరు వస్తుందో లేకుంటే ఉన్న పేరు కూడా ఊడటం ఖాయమని కూటమి పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 2024లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం డబ్బులు పంచిన వారికే స్టోర్లు గోకులం షెడ్లు రావడం ఎంత వరకు సబవని ఆవేదనకు చేస్తున్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన బిజెపి నాయకులు కూడా గుమ్మనూరు జయరాం గేలుపు కోసం ఎన్నో పస్తులు ఉండి గెలిపిస్తే కొంతమంది కష్టపడిన వారికి ఏమాత్రం గుర్తింపు లేకుండా చేశారు మండలంలో ఒక స్టోర్ గాని ఒక పదవి గాని ఇవ్వకుండా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది తెలుగుదేశం పార్టీ కోసం కార్యకర్తలు ఎప్పుడూ పనిచేశారు నాయకుల కోసం కార్యకర్తల పనిచేసి చూపించారు కొంతమంది నాయకులు మాత్రం కష్టపడిన కార్యకర్తలను పక్కనపెట్టి న నాయకులపై జిల్లా అధ్యక్షులు గాని రాష్ట్ర అధ్యక్షులు గాని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకొని అలాంటి వారిపై పార్టీలో పదవి ఇవ్వకుండా చూస్తే అందరికీ మంచిది లేకపోతే మరల మాకే పెద్దనాలంటూ చెలాయిస్తున్నారు గత పది రోజుల నుంచి మరలా పాత వారికి పెద్దలను ఇస్తే గంగిగోవు లాంటి వారు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ తో లబ్ధి చేకూర్చుకున్న వారు ఇప్పుడు జితేంద్ర గౌడ్ విమర్శించడం చాలా విడ్డూరంగా ఉంది అలాంటి నాయకులు ఎక్కడ బెల్లం ఉంటే అక్కడ వెళ్ళటం వారికి అలవాటుగా మారింది మరలా అప్పుడు గుమ్మనూరు జయరాం విమర్శించిన వారే సొంత ప్రయోజనాల కోసం గుమ్మనూరు జయరాం ని ఏకంగా నిరంతరం భజనలు చేస్తున్నారు వచ్చే శీర్షికలో ఏ కార్యకర్తకు ఏ నాయకుడు మోసం చేశారు వారి పేర్లతో సహా ముద్రించమని సూర్య న్యూస్ కి కార్యకర్తలు ఆధారలతో సహా ఇచ్చారు. వచ్చే శీర్షికలో వారి పేరు కూడా ముద్రిస్తాం ఇప్పటికైనా మండల ఇన్చార్జి ఈశ్వర్ కష్టపడిన కార్యకర్తను గుర్తించి అందరికీ న్యాయం చేయాలని లేకపోతే రాష్ట్ర కార్యాలయం కూడా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలు యదేచ్ఛంగా చెప్పడం గమనార్హం ఇప్పటికైనా ఎమ్మెల్యే జయరామ్ మండల ఇన్చార్జి ఈశ్వర్ కార్యకర్తలతో కలిసి అందరికీ న్యాయం చేయాలని కార్యకర్తలను కోరుతున్నారు.

## ఎమ్మెల్యే తాతయ్యకు వెంకటరమణ గురుదేవుల ఆశీస్సులు



**జగ్గయ్యపేట జనవరి13 సూర్య న్యూస్** సంక్రాంతి పండుగ సందర్భంగా బలుసుపాడు గురుదామ్ లో జరిగిన భోగి పండుగ ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఆశ్రమ వ్యవస్థా పకులు ప్రముఖ ఆధ్యాత్మిక తత్వవేత్త శివశ్రీ గంటేల వెంకటరమణ తాతయ్యకు శుభాశీస్సులు అందజేశారు.

## వైభవంగా శ్రీ గోదాదేవి కళ్యాణం

**జగ్గయ్యపేట జనవరి13 సూర్య న్యూస్** పావనకృష్ణానదితీరంలోపంచనారసింహక్షేత్రంగా విలసిల్లుతున్న వేదాద్రిపై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి





దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా పర్వదినమైన భోగి రోజు దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి (శ్రీ అండాళ్) కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థాన అర్చకులు శాస్త్రోక్తముగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారి అమ్మవార్ల కళ్యాణం వీక్షించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వియల్ ఇందిరాదత్తు శ్రీ స్వామి వారికి, శ్రీ చెంచులక్ష్మి, శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్లకు కళ్యాణ వస్త్రాలు సమర్పించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ దేవస్థానం తరుపున అన్న ప్రసాద వితరణ చేసినట్లుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.


# పెనుకొండలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

**సీఎం చంద్రబాబు పాలనతో సంక్షేమ స్వర్ణాంధ్ర ఆవిర్భావం....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**పెనుకొండ జనవరి 13 సూర్య న్యూస్** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ స్వర్ణాంధ్రగా ఆవిర్భవిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్







సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో జరిగాయి.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమం అమలు చేస్తూనే మరోవైపు సంపద సృష్టికి అనేక





పరిశ్రమలను సీఎం చంద్రబాబు తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో రైతులు సహా అన్ని వర్గాల ప్రజల్లోనూ ఆనందం నెలకొందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ స్వర్ణాంధ్రగా ఆవిర్భవిస్తోందన్నారు. ఓ ప్రశ్నకు మంత్రి సవిత సమాధానమిస్తూ, పనికిరాని వస్తువులను భోగి మంటల్లో వేయడం సాంప్రదాయమని, ఇప్పటికే ప్రజలు కొన్నింటిని మంటల్లో పడేశారని పరోక్షంగా వైసీపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**నమ్మకం నిలబెట్టుకునేలా పాలన:–** అంతకుముందు నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినవిధంగా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం పథకం కూడా అమలు చేయబోతున్నామన్నారు. రైతులకు అన్నివిధాలా మేలు కలిగేలా పాలన సాగిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం రాగానే రాష్ట్ర ప్రభుత్వం తరపున వాటా సాయం అందజేయనున్నట్లు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ కింద త్వరలో పరికరాలు పంపిణీ చేయనున్నామని మంత్రి తెలిపారు. రెవెన్యూ సదస్సులు, పొలం పిలుస్తోంది, పల్లె పండుగ పేరుతో రాష్ట్రంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

**ఘనంగా సంక్రాంతి సంబరాలు:–** జూనియర్ కళాశాల మైదానం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో నియోజక వర్గానికి చెందిన వేలాది మంది మహిళలు, యువకులు ఉత్సాహం పాల్గొన్నారు.ముగ్గుల పోటీలు నిర్వహించారు. నాయకుల మధ్య టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. కోడిపందెలు, పొట్టేళ్ల తో పోటీలు, గాలిపతాలు వేగరవేయడం హరిదాసు కథలు, వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొం దిన మొదటి బహుమతికి 10000 రెండో బహుమతికి 5000 మూడో బహుమతికి 3000 తో పాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రదానం చేశారు. మహిళలు వేసిన ప్రతి ముగ్గనూ మంత్రి పరిశీలించి, అభినందలు తెలిపారు. మంత్రి సవిత స్వయంగా ఎద్దుల బండి నడిపారు. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 14 జనవరి, 2025

## రాష్ట్రస్థాయి ఎద్దుల బండి పోటీలు





**కోవూరు జనవరి 13 సూర్య న్యూస్** నియోజకవర్గం కోవూరు మండలం కొత్తూరు రోడ్డు వద్ద రాష్ట్రస్థాయి ఎడ్ల బండ్ల పోటీలు వివిధ రాష్ట్రాల నుండి ఎద్దులతో పాల్గొని అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు చేరుకొని పోటీలను వీక్షించారు పోటీల అనంతరం మొదటి,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేస్తారు.

### జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

## వైసిపి నాయకులు సద్దుల చంద్రశేఖర్ రెడ్డి

**నంద్యాల జనవరి 13 సూర్య న్యూస్** జిల్లాప్రజలకువైసిపినాయకులకు,కార్యకర్తలకు,పార్టీ అభిమానులకు,అధికారులకు మరియు శ్రేయోభిలాషులకు గగుటూరు వైసిపి నాయకులు





సద్దల చంద్రశేఖర్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంటలు సంక్రాంతికి ఇంటికి వచ్చి ప్రతి ఇల్లు ధాన్యపు రాశులతో కళకళలాడుతుంటాయని, ఇంటి ముంగిళ్ళలో ముత్యాల ముగ్గులు, గుమ్మడి పూల గొబ్బెమ్మలు, గడప గడపకు పసుపు రాసి కుంకుమతో అలంకారాలు, మామిడి తోరణాలు, కొత్త అల్లుళ్ళు,కొత్త కోడళ్ళు, బంధు మిత్రులకు స్వాగతాలు, భోగిమంటల భగ భగలు, చెడును దహనం చేసి, మంచిని కోరుకొనే పండుగ భోగ భాగ్యాల పండుగ సంక్రాంతి పండుగ నూతన సంవత్సరంలో మొదటి పండుగ అని హిందువులకు అతి ముఖ్యమైన పండుగ అని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే ఈ సంక్రాంతి మాత్రమే కాకుండా ఈ సంవత్సరం మొత్తం కూడా రైతులకు మంచి జరగాలని వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కూడా రావాలని ఇందుకు ప్రభుత్వం తమ వంతుగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో బ్యాటరీ చెయ్యి అమర్చుట



**కొవ్వూరు జనవరి 13 సూర్య న్యూస్** : కొవ్వూరు మండలానికి చెందిన దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో దేవరపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైనా శెట్టి నాగేశ్వరావుకి లక్ష రూపాయలు విలువ చేస్తే బ్యాటరీతో పని చేస్తే చెయ్యి హైదరాబాదులో రోటరీ క్లబ్ సహకారం తో ఉచితముగ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజమండ్రి నుండి హైదరాబాద్ వెళ్లి రావడానికి ప్రయాణ ఖర్చులు నిమిత్తము అక్క 1,200 రూపాయలు, బాబు అన్న ప్రవీణ్ అన్న 2,000 వేల రూపాయలు సహాయం అందించారు సహాయం చేసిన, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి దేవోక్తి చిడిపి సోషల్ ప్రతి నిధులు ప్రత్తిపాటి నాగరాజు ధన్యవాదములు తెలియజేసారు.

### కూటమి నాయకులకు 38 వార్డు ప్రజలందరికి

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

## 38 వార్డ్ ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి

**నంద్యాల జనవరి 13 సూర్య న్యూస్** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను నియోజకవర్గ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో



జరుపుకోవాలని, నియోజకవర్గ 38 వార్డు ప్రజలకు సంక్రాంతి సకల శుభాలు అందించాలని 38వ వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని వైయస్సార్ నగర్, నందమూరి నగర్, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వార్డు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గంలో విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,భోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాలని, రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మన మంత్రివర్యులు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్, పనిచేస్తున్నారని ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### భోగి మంటలలో విద్యుత్ బిల్లును దహనం చేస్తున్న

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప

**బుక్కరాయసముద్రం జనవరి 13 సూర్య న్యూస్** మండలంలో 10 కేంద్రాలలో భోగిమంటలలో విద్యుత్ బిల్లుల దహన కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో



నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓనల్లప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయమని బాదుడే బాదుడని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత 17 వేల కోట్లు భారాన్ని వేసింది. మరో 8 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపడానికి సిద్ధమైందని విద్యుత్తు చార్జీల పెంపు వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి పెద్ద ఎత్తున భారం పడుతున్నది. విద్యుత్ కంపెనీలతో ఒప్పందాలను చేసుకొని వారిని సంతృప్తి పరచడానికి ప్రజల మీద భారాలు వేస్తున్నారు అని అన్నారు అదేవిధంగా విద్యుత్ ఒప్పందాల ను ఆసరా చేసుకుని కార్పొరేట్ శక్తులకు పాలక ప్రతిపక్ష పార్టీలు ఊడిగం చేస్తున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంలో భోగిమంటలలో విద్యుత్ బిల్లులను దహనం చేయాలని సిపిఎం పార్టీ మండలంలో విద్యుత్ బిల్లుల దహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రజలను చైతన్యం చేస్తూ కార్యకర్తలను సమాయత్తం చేస్తూ రాబోవు కాలంలో విద్యుత్ ఉద్యమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుల్లాయప్ప మండల కమిటీ సభ్యులు సి నాగేంద్ర నెట్టికంటయ్య సంజీవరెడ్డి శివారెడ్డి శ్రీనివాసులు వేణుగోపాల్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 50 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధికి అసిస్ట్ చేయూత

### సంస్థ పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న అసిస్ట్ రంగారావు

### రెండు రోజుల పాటు నిర్వహించిన స్వర్ణోత్సవ సంబరాలు...హాజరైన మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు

**చిలకలూరిపేట జనవరి 13సూర్య న్యూస్** మొదటి అడుగు చిన్నదే. లక్ష్యంగా బలంగా ఉన్నప్పుడు, కఠోర శ్రమ, దృఢ సంకల్పం: నిరంతరం శ్రమించడం... లక్ష్యసాధన కోసం కష్టపడి పనిచేయడం విజయానికి దారితీస్తోంది. ఆ లక్ష్యసాధన కోసం చేసే ప్రయత్నం నెరవేరుతుంది. 50 సంవత్సరాల కిందట ఓ చిరు ఉద్యోగి ఆలోచనల నుంచి, ఆయన ఆశయం కోసం స్థాపించిన ప్రముఖ స్వచ్ఛంధ సంస్థ అసిస్ట్ ఇండియా స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకుంది. జాష్టి రంగారావు అలనాడు పేద గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం, వారి అభ్యున్నతి కోసం స్థాపించిన ఈ సంస్థ ఆయన ఇంటి పేరునే మార్చివేసింది. దీన్ని బట్టే ఆ సంస్థ కోసం, దాని అభివృద్ధి కోసం అసిస్ట్ రంగారావు ఎంతగా శ్రమించారో అర్థమౌతుంది. సంస్థ పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న రంగారావు గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలపై అవగాహన ఉంది. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు తెలుసు. అందుకు కావాల్సిన పరిష్కారం తెలుసు. అసిస్ట్ గత రెండు రోజులు నిర్వహించిన స్వర్ణోత్సవ సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు భాగస్వాములు అయ్యారు. సంస్థ పురోగాభివృద్ధికి పడ్డ కష్టం, ఇందు కోసం రచించిన వ్యూహాలు వివరించారు. ఒక స్వచ్ఛంధ సంస్థ 50 సంవత్సరాల పాటు సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం. ఇటీవల 50 సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా గ్రామీణాభివృద్ధికి చేసిన




సేవా కార్యక్రమాలను గుర్తించిన అమెరికాకు చెందిన స్వచ్ఛంద సేవాసంస్థ ఇటీవల గౌరవ డాక్టరేట్ ను రంగారావుకు అందించింది.

**విస్తరించిన సేవా కార్యక్రమాలు:** 50 సంవత్సరాల కాలంలో 91,550 కుటుంబాలకు బోర్లుద్వారా నీటి వసతిని కల్పించారు. 74 వేలమంది బాలకార్మికులకు విముక్తి, విద్యను కొనసాగిస్తున్నారు. 50వేల కుటుంబాలకు సురక్షిత మంచినీటిని అందిస్తున్నారు. 39 వేల కుటుంబాలకు పారిశుధ్య వసతి కల్పించారు. 40వేల కుటుంబాలకు పారిశుధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 28వేల గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించారు. 30వేల నిరుపేద కుటుంబాలకు గృహవసతి కల్పించారు. 18వేల ఎకరాలకు సాగునీటి వసతి, 13వేల మంది యువతకు వృత్తి విద్యద్వారా ఉపాధి, 20వేల నిరుపేద కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన, 6లక్షల మంది ప్రజల ఆలోచనలలో సానుకూల మార్పు కోవిడ్ 19 సమయంలో 1, 22వేలమందికి జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. 48ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్య పరికరాలు అందించారన్నారు. సునామీ సమయంలో 6,500 కుటుంబాలకు బోట్లు, నెట్లు అందించారు. 17కోట్ల రూపాయిలు స్వయం సహాయసంఘాలకు రుణ సహాయం అందించారు. ఇటీవల కృష్ణానది వరదబాధితులకు కోటి రూపాయిలు విలువచేసే నిత్యావసరాలు పంపిణీ చేశారు . ఈ సంస్థ అధినేత అసిస్ట్ రంగారావు స్ఫూర్తిదాయక ప్రయాణం భవిష్యత్ తరాలుకు ఒక పాఠం కావాలి.


### సుఖ సంతోషాలతో సంక్రాంతి

## జరుపుకోవాలి

**గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్**

**వెంకటేష్ యదవ్ ను కలిసిన కాశీవిశ్వనాథం, తోట మల్లిఖార్జునరావు**

**గుంటూరు జనవరి 13సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటింటికి నిజమైన సంక్రాంతి పండుగ సాకారమైందని గుంటూరు పశ్చిమ



నియోజకవర్గం టీడీపీ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ చెప్పారు. టీడీపీ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్‌ను శాలువతో సత్కరించి సోమవారం స్మైల్ ఫౌండేషన్ అధినేత గుండా కాశీవిశ్వనాథం సాక్షిత న్యూస్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఇంచార్జ్ తోట మల్లికార్జునరావు, శ్రీధర్ లు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ భోగ భాగ్యాల భోగి.. సుఖ సంతోషాల సంక్రాంతి.. కమ్మని వంటల కనుమ.. కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్ష వ్యక్తం చేవారు. సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని పేర్కొన్నారు. పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

## ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**: ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**శింగనమల జనవరి 13సూర్య న్యూస్** నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎండా వాన తేడా లేకుండా సంవత్సరం అంతా ఎంతో కష్టపడి రైతులు పండించిన పంటలు ఇంటికి చేరే రోజు, ప్రతి ఇంట చిరునవ్వులు సుఖసంతోషాలతో బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకోవాలని, సిరి సంపదలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు జనవరి 13 సూర్య న్యూస్** జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు సంక్రాంతి పండుగను పొంగలి, పిండివంటలతో, పితృ దేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు కనుమ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని, ప్రజలందరికీ మంచి జరగాలని జిల్లా కలెక్టర్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### సంక్రాంతి పండుగను

## ఆనందంగా జరుపుకోవాలి

**రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్**

**కర్నూలు జనవరి 13 సూర్య న్యూస్** తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ ఎంతో ముఖ్యమైన పండుగని, మూడు రోజులపాటు నిర్వహించుకునే ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా



జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో నిత్య నూతన వెలుగులు నింపి, ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, చిరునవ్వులతో, సిరి సంపదలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తూ ముందుకు సాగాలని, ప్రజలందరికీ జరగాలని ఆయనరాష్ట్ర ప్రజలందరికీ భోగి – సంక్రాంతి – కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**- వేమిరెడ్డి దంపతులు**

**కోవూరు జనవరి 13 సూర్య న్యూస్** ప్రజల మధ్య సత్సంబంధాలు పెంచి సుఖ సంతోషాలు పంచే మకర సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో వర్ధిల్లాలని నెల్లూరు



పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా వారు నెల్లూరు పార్లమెంట్, కోవూరు నియోజకవర్గ ప్రజానీకం, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్య కాలమన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఇంటింటా కొత్త కాంతులు వెల్లి విరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని కోరారు. సంక్రాంతి కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సకల జన హితమే లక్ష్యంగా ప్రగతి పథం దిశగా పయనిస్తోందన్నారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని కోరారు.

# ఫాదర్ ఫెర్రర్ జిల్లాకు చేసిన సేవలు వెలకట్టలేనివి

### ఉద్యోగస్తుల ఐక్యతకు క్రికెట్ టోర్నీ...ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నీ ప్రారంభం

### మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్న్ క్రికెట్ అసోసియేషన్

**అనంతపురం జనవరి 13సూర్య న్యూస్** జిల్లాకు ఫాదర్ ఫెర్రర్ విద్య, వైద్య, క్రీడా రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఆయన పేరు మీద ఉద్యోగస్తులందరినీ ఒక వేదిక మీదకు తెచ్చి ఉద్యోగుల ఐక్యత కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు. వెట్రన్స్ క్రికెటర్ అసోసియేషన్ ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ ఫెర్రర్ జిల్లా స్థాయి ఉద్యోగస్తుల క్రికెట్ ఆరో రౌండ్ పోటీలను సోమవారం ఆర్డిటి మైదానం నందు మచ్చా రామలింగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా సభకు విజయరాజు కార్యదర్శి అధ్యక్షత వహించారు కార్యక్రమంలో రఘు, శంకర్, నాయక్, లాయర్ జయరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు రాయదుర్గం ఆర్టీసీ జట్టు లాయర్స్ జట్ల మధ్య పోటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉన్న



ఉద్యోగస్తులకు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా ఆటవిడుపుతోపాటు వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం రాయదుర్గం ఆర్టీసీ జట్టును లాయర్స్ జట్టుని మచ్చా రామలింగారెడ్డి పరిచయం చేసుకొని ఫాదర్ ఫెర్రర్ టోర్నమెంటుని



ప్రారంభించారు. రెండు జట్లను పరిచయం చేసుకున్నా అనంతరం మచ్చా రామలింగారెడ్డి బ్యాటింగ్ చేసి మ్యాచ్ ను లాంఛనంగా ప్రారంభించారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరికలు

**మహబూబాబాద్ జనవరి 13 సూర్య న్యూస్:** గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను నడిపిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో సిపిఐ ఎంఎల్



న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు గోపన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు సోమవారం జాయిన్ అయ్యారు. మితవాద రివిజనిస్టు రాజకీయాలను వ్యతిరేకిస్తూ రూపొందించిన ప్రతిఘటన పోరాటాలను పురోగమింప చేద్దామని,దున్నేవాడికే భూమి కావాలని ఈ దేశంలో భూమి భుక్తి విముక్తి కోసం పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న నాయకత్వంలో సాగుతున్న ఉద్యమంలో చేరడం జరిగిందని అన్నారు. దేశంలో అనేక అసమానతలు, దోపిడీ దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని ఈ చేరిక సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ దేశంలో అనేక ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని ఈ ప్రజా ఉద్యమాలలో విప్లవకారులు అనేక త్యాగాలు చేశారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో పది లక్షల ఎకరాలకు పైగా పార్టీ నాయకత్వంలో పోడు భూములు కొట్టించి ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర పార్టీకి ఉందని అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో నిర్మించిన ప్రజా ఉద్యమంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తమ వంతు పాత్రను పోషిస్తున్నారని రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్, జిల్లా నాయకులు డి ఉపేందర్, ఆలకుంట్ల సాయిలు, బిక్షపతి, దొడ్డ రాజు, భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

**పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు**

**ఆత్రేయపురం జనవరి 13సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థాన ప్రాంగణంలో



వైభవంగా జరిగిన గోదాదేవి అమ్మవారు రంగనాథుల స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఘనంగా జరిగింది. ఉత్సవాల్లో భక్తులు వేలాదిగా తరలిరాగాఈ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. సాంప్రదాయ బద్ధంగా ప్రభుత్వం తరుపున కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం అనంతరం ఎమ్మెల్యే దంపతులు దర్శించుకున్నారు. గోదాదేవి అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరుకున్నట్లు సత్యానందరావు తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని సత్యానందరావు దంపతులు దర్శించుకున్నారు. స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కంఠంశెట్టి శ్రీనివాస్, ఎపుగంటి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా భోగి మంటలు



**యాడికి జనవరి 13 సూర్య న్యూస్** మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మెయిన్ బజార్లో పెద్దమ్మ గుడి దగ్గర భోగిమంటలు ఏర్పాటు చేయడం జరిగింది . పెద్ద ఎత్తున పిల్లలు పెద్దలు మహిళలు పాల్గొని రంగవల్లులు డాన్స్ ప్రోగ్రాములు చిన్నపిల్లల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా మన సంస్కృతి సాంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనె భావనతో ఏటా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## బయ్యారం మండలం బిజెపి అధ్యక్షులుగా నాయిని శ్రీనివాస్

**కొత్తగూడెం జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడుగా మోకాళ్ళ విశ్వేశ్వరరావు నియామకము**



**మహబూబాబాద్ జనవరి 13 సూర్య న్యూస్:** బిజెపి పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడిగా నాయిని శ్రీనివాస్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల ఇన్చార్జ్, రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మి నారాయణ,కోర్ కమిటీ నాయకులు సోమవారం నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకానికి మరింత రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులకు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షుడు, పలువురి ఇతర నాయకులకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ గా బయ్యారం మండలం మొట్ల తిమ్మాపురం గ్రామానికి చెందిన మోకాళ్ళ విశ్వేశ్వరరావుకు నియామక ఉత్తర్వులు అందించినట్లు వారు తెలిపారు.

## వివేకానందకి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**చాగల్లు జనవరి 13 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ఊనగట్ల గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు కొవ్వూరు ఎమ్మెల్యే



ముప్పిడి వెంకటేశ్వరరావు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుతన ఆధ్యాత్మిక, తత్వ బోధనలతో ప్రపంచానికి భారతదేశ విశిష్టతను, యువతలో నిరంతర స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ తన ఆధ్యాత్మిక, తత్వ బోధనలతో ప్రపంచానికి విశిష్టతను, యువతలో నిరంతర స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు స్వామి వివేకానంద అంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసవత్తరంగా మూడోరోజు సాగిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు

**ఫైనల్ లో అనూహ్యంగా విజేతలుగా నిలిచిన రెండు జట్లు**

**పోటీలకు హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు కుటుంబం,పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం**

**విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం జనవరి 13సూర్య న్యూస్ :** సంక్రాంతి పండగను తలపించేలా సంక్రాంతి పండగకు ముందే అంబరాన్ని అంటేలా ఆత్రేయపురంలో నిర్వహించిన సర్







ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు మూడవ రోజు రసవత్తరంగా సాగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, హాజరయ్యారు. సత్యానందరావు,సుబ్రహ్మణ్యం,ఆకుల రామకృష్ణ జెండా ఊపి సెమీ ఫైనల్ డ్రాగన్ పడవ పోటీలను ప్రారంభించారు. ఉత్కంఠ భరితంగా డ్రాగన్ పడవల పోటీలు జరిగిన డ్రాగన్ పడవల పోటీల సెమీ ఫైనల్స్ లో అద్భుతంగా ప్రతిభ కనబరిచి పల్నాడు పేంథర్స్, జంగారెడ్డిగూడెం జెయింట్స్, ఎన్టీఆర్ ఈగిల్స్ ఫైనల్ కు చేరుకున్నాయి. ఫైనల్ పోటీలలో నువ్వా నేనా అన్నట్టు పోటీలో నిలిచిన జంగారెడ్డిగూడెం, పల్నాడు పెంథర్స్‌లో విజేత ఎవరో తేల్చడం నిర్వాహకులకు కష్టతరం అయ్యింది. ఎమ్మెల్యే సత్యానందరావు సూచనల మేరకు కను రెప్ప పాటు తేడాలో పోటీలో విజేతలుగా నిలిచిన జంగారెడ్డిగూడెం జెయింట్స్,పల్నాడు పెంథర్స్ జట్లను మొదటి విజేతలుగా నిర్వాహకులు ప్రకటించారు. రెండవ స్థానం రద్దు చేయడంతో మూడవ






స్థానాన్ని ఎన్టీఆర్ ఈగల్స్ జట్టు కైవసం చేసుకున్నారు. విజేతలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా రెండు జట్లకు చెరొక లక్ష రూపాయల నగదు బహుమతి, చెరొక ట్రోఫీలను , మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసారు. ఎన్టీఆర్ ఈగిల్స్ జుట్టు తృతీయ స్థానంలో నిలిచి రూ. 30 వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. ముగ్గుల పోటీల విజేతలుఈ సంబరాలలో భాగంగా మొదటి రోజు జరిగిన రంగవల్లుల పోటీలలో రావులపాలెం గ్రామానికి చెందిన జి అమ్మాజీ మొదటి విజేతగా,ఈతకోట గ్రామానికి చెందిన కె సృజన రెండవ విజేతగా,రాజమహేంద్రవరానికి చెందిన టి ఆదిశ్రీ మూడవ విజేతగా నిలిచారు. ఈ పోటీలను ఎమ్మెల్యే సత్యానందరావు కుటుంబ సభ్యులుతిలకించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ముగింపు సభలో సత్యానందరావు ప్రసంగిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పూర్తి సహాయ సహకారాలు అందించిన కూటమి నాయకులకు,కార్యకర్తలకు,అన్ని శాఖల అధికారులకు, ఉద్యోగులకు, పాత్రికేయ మిత్రులకు,అన్ని శాఖల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలు నూతనోత్సాహం నింపాయని ప్రతియేటా ఇంతకుమించి మరింత గొప్పగా ఈ పోటీలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నీటి ప్రాజెక్ట్ ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వెంకటరాజు గబ్బర్ సింగ్,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో ఆనందోత్సవాలతో గోదాదేవి శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం

**గుంతకల్లు జనవరి 13 సూర్య న్యూస్ :** కసాపురం దేవస్థానం లో స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం వైష్ణవ





ఆలయాల్లో జరిగే కళ్యాణ వేడుకల్లో తిలకించేందుకు రెండు కళ్ళు సరిపోవు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో వైభవంగా జరిగినది ఉభయ దారులైన గాది కృష్ణవేణి ఉమా శంకర్ వారి దంపతులు ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరుశురాముడు దంపతుల చేతుల మీదుగా ఆలయ అర్చకులు నందకిషోర్ రాకేష్ చెన్నకేశవ స్వామి నేతృత్వంలో ధనుర్మాసంలో చివరి రోజు ఈరోజు ఎంతో విశేషమైనటువంటి రోజు సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుని తన వంటి కదలే రూపంలోనే వివాహమాడారు వారి అవతారాల్లో కానీ గోదాదేవి మానవ కన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన శ్రీ రంగనాథుని వివాహమాడింది గోదాదేవి కళ్యాణం తన ఆదరణ విగ్రహ స్వరూపమైన భగవంతుని కదిలేటట్టు చేసుకుంది అదే అమ్మవారి యొక్క గొప్పతనం మన ఎదురు గుండా కనిపించే విగ్రహాన్ని అదే దైవమని విశ్వసించే మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదిలేలా చేసుకున్న ఆండాలు తల్లి నిరూపించింది. 110 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పౌర్ణమి రోజున దేవస్థానంలో ఇంతటి పవిత్రమైన కళ్యాణం జరగడం భక్తులు అందరూ ఆనందోత్సవాల్లో అంగరంగ వైభవంగా కమనీయంగా జరిగినది. వైకుంఠ ఏకాదశి సేవకు వచ్చిన గరుడ సేన జనార్ధన్ మంజు సత్య వారి మిత్ర బృందానికి అక్షయపాత్ర శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామలింగ భక్తులు పాల్గొన్నారు.

## కొవ్వూరు లో భోగి మంటలు ఏర్పాటు



**కొవ్వూరు జనవరి 13 సూర్య న్యూస్ :** పట్టణంలో వీధి వీధిలోను భోగి మంటలను ఏర్పాటు చేసి ప్రజలు వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు వేకువజాము నుంచి భోగి మంటల దగ్గర ప్రజలు సందడి చేస్తున్నారు చిన్నారులు భోగి పిడకలను మంటలలో వేసి ఆనందాలు పంచుకున్నారు. కొత్త అల్లుళ్లతో, దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో ప్రతి ఇంట సంక్రాంతి అంబరాన్నంటింది.

## పార్టీ అభివృద్ధికి కృషి చేసిన.... కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుంది

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుంది:ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి**

**చిప్పగిరి జనవరి 13 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తను కూడా తన గుండెల్లో పెట్టుకునే మనస్తత్వం గల








నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి అన్నారు. సోమవారం చిప్పగిరి లోని ఎమ్మెల్యే కార్యాలయం లో వైసిపి పార్టీ పెద్దలు జిల్లా కార్యదర్శిగా అర్ధగేరి శ్రీనివాసులు, రెండవసారి చిప్పగిరి వైసీపీ మండల కన్వీనర్ గా జూటూరు మారయ్య, హాలహర్వి మండల కన్వీనర్ గా రామిరెడ్డి లను ఎన్నుకున్నందుకు గాను ఎమ్మెల్యే బుసినే విరుపాక్షిని కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, పార్టీ పెద్దలకు, జిల్లా అధ్యక్షుడు ఎస్.వి మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ పార్టీలో ప్రతి కార్యకర్తకు ఒక గుర్తింపు ఇవ్వాలి అనే పదాన్ని అక్షరాల నిజం చేసే పార్టీ ఏదైనా ఉందంటే మన వైఎస్ఆర్సిపి పార్టీ అన్నారు. అందుకు ఉదాహరణ ఒక సాదాసీదా కార్యకర్త అయినటువంటి అర్థగిరి శ్రీనివాసులు ను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కూడా ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడకుండా ముందుకు పోవాలన్నారు. నియోజక వర్గంలో పార్టీ కోసం కష్టపడే అందరికీ కూడా అందుబాటులో నేను ఉంటాను అన్నారు. కార్యకర్తలు అందరూ కూడా తమ సహకారం కూడా నాకు అందివ్వాలన్నారు. భవిష్యత్తులో ఆలూరు నియోజకవర్గం లో వైఎస్సార్సీపీ తిరుగులేని శక్తిగా మారుతుంది అన్నారు. అదేవిధంగా నాయకులతో పాటు ప్రతి ఒక్క కార్యకర్త కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నియోజక వర్గ ప్రజలకు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కామినేహాల్ జనార్ధన్, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సాదర,రెడ్ల కులస్థుల ఆధ్వర్యంలో.... వైసీపీ జిల్లా లీగల్ సెల్ అద్యక్షుడు రమాకాంత్ రెడ్డి కి సన్మానం

**సోమందేపల్లి జనవరి 13 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయిజిల్లా వైసిపి లీగల్ సెల్ విభాగ అధ్యక్షుడిగ రమాకాంత్ రెడ్డిని నియమించారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్,మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు,పెనుకొండ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,వైసిపి నాయకులు జగదీష్ రెడ్డి, టాక్టర్ శ్రీరాములు,పట్టణ అధ్యక్షులు







,ఈ సందర్భంగ సోమవారం సోమందేపల్లిలోని రమాకాంత్ రెడ్డి ఇంటిలో సోమందేపల్లి మండల సాదర,రెడ్డి కులస్థులు గజ మాలతో ఘనంగ సత్కరించి,శాలువాతో సన్మానించారు. తన పై ధన్యవాదాలు తెలిపారు రమాకాంత్ రెడ్డి,అదే విధంగ తనను సన్మానించిన తన కుల బాంధవులైన సాదర,రెడ్డి కులస్థులకు,మైనారిటి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఇమావళి, రఘునాథ్ రెడ్డి,సూర్య ప్రతాప్ రెడ్డి, సాగర కులస్తులు, వైసిపి కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చాగల్లు జనవరి 13 సూర్య న్యూస్ :** ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమ అభివృద్ధితో పాటు, పశువుల సంరక్షణకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు చాగల్లు మండలంలోని మల్లవరం గౌరుపల్లిలో ఏర్పాటు చేసినట్లు గోకులం షెడ్డులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షులు నాదెండ్ల శ్రీరామ్ చౌదరి,మరియు పార్టీ నాయకులు ఆళ్ళ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి
# వాహనం నడపాలి

**ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**మితిమీరిన వేగంతో వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరిక**

**వాహన దారులకు రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ రూల్స్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించిన ఎస్సై పి ఆదిలక్ష్మి**

**దుత్తలూరు జనవరి 13 సూర్య న్యూస్** మండలం లోని తెడ్డు పాడు గ్రామం నుండి ఎస్సై పి ఆదిలక్ష్మి సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ మధ్య కాలంలో వాహన దారులు





మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, ప్రమాదాలకు గురి కావడం, ట్రాఫిక్ రూల్స్ పై సరైన అవగాహన లేకపోవడం, హెల్మెట్ ధరించక పోవడం వంటి ఇలాంటి వాటిపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే తలకు ఎటువంటి గాయం కాకుండా కొంత వరకు మన ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా మండలం లోని ద్విచక్ర వాహనం కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించి జాగ్రత్తగా మోటర్ సైకిల్ నడపాలని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మనపై ఆధారపడి బ్రతుకుతున్న కుటుంబం ఒంటరి అవుతుందని అన్నారు. అలాగే ఎవ్వరూ కూడా నిర్లక్ష్య వైఖరి వహించకూడదని, లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ ర్యాలీలో భాగంగా దుత్తలూరు పోలీసు సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన కరెంటు చార్జీల బిల్లులు భోగి మంటల్లో వేసి తగలబెట్టి
## కూటమిప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెల్పిన సీపిఎం

**హొళగుంద జనవరి 13 సూర్య న్యూస్:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లుపెట్టేవిధానాన్నిమానుకోవాలని కోరుతూ భోగిమంటలో కరెంటు బిల్లులు వేసి



తగలబెట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ ప్రాంతీయ కమిటీ సభ్యులు వెంకటేష్,నాయకులు నాగరాజు మాట్లాడుతూ సంక్రాంతి భోగి పండుగను ఎంతో సంబరంగా ఆనందంగా జరుపుకుంటారనీ,పంటలు పండించిన కొత్తధాన్యం ఇంటికి వచ్చి ప్రజలు పిండి వంటలతో రకరకాలుగా వంటలు చేసుకుని బంధుమిత్రులతో సంతోషంగా ఉంటారనీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్రాంతి పండుగ సంతోషం ప్రజలకు దూరమైపోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వలన సామాన్య పేద,మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో పిండి వంటలు చేసుకొని సంతోషంగా తినే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దీనికి తోడు కరెంటు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజల పై20వేల కోట్ల రూపాయల భారాలు వేసి కరెంటు చార్జీలు పెంచి ప్రజలకు సంక్రాంతి పండగ ఆనందం లేకుండా చేశారన్నారు. కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారము కరెంటు చార్జీలు తగ్గించాలని, పెంచిన కరెంటు ట్రూ ఆఫ్ చార్జిలను వెంటనే రద్దు చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. స్మార్ట్ మీటర్లుపెట్టేవిధానాన్నిమానుకోవాలనిడిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సీనియర్ నాయకులు కట్టప్ప, ద్యావన్న,ఈడిగ రాముడు, ఈడిగఈరన్న,వాసప్ప, గురుపాద,ఆలం, తదితరులు పాల్గొన్నారు.

## దారిలో రాళ్లు పెట్టారని ఇరువర్గాల మధ్య ఘర్షణ

**గ్రామ టిడిపి నాయకునికి తీవ్ర గాయాలు**

**గుంతకల్లు ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు**

**చిప్పగిరి జనవరి 13 సూర్య న్యూస్** మండల పరిధిలోని బంటనహల్ గ్రామంలో సోమవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి, టిడిపి నాయకునికి తీవ్ర గాయాలై



ఆసుపత్రికీ తరలించినట్లు గ్రామస్తులు విలేకరులకు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు చిప్పగిరి మండలంలోని బంటనహళ్ గ్రామంలో రోడ్డు కు రాళ్లు అడ్డుపెట్టారు అనే విషయంలో రెండు రోజుల కిందట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కాజీపురం రామాంజనేయులు వర్గానికి, అదే గ్రామానికి చెందిన తలారి సూరి వర్గానికి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీంతో సోమవారం తలారి సూరి వర్గం, టిడిపి నాయకుడు రామాంజనేయులు వర్గంపై దాడి చేసి కట్టెలతో కొట్టి తలకు బలమైన రక్త గాయాలు చేసినట్లు, తీవ్రంగా గాయపడిన టిడిపి నాయకుడు రామాంజనేయులు ను గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి, అక్కడనుండి మెరుగైన చికిత్స కోసం అనంతపురం కు, అక్కడి నుండి కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం డాక్టర్లు రేఫర్ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంకా ఈ విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రీగిరిలో వార్షిక ఆరుద్రోత్సవం

**సంప్రదాయబద్ధంగా వార్షిక ఆరుద్రోత్సవం**

**ఆదివారం రాత్రి శ్రీస్వామివార్లకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,**

**సోమవారం వేకువజామున శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తుల ఉత్తర ద్వార దర్శనం,**

**ఉత్సవంలో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ, గ్రామోత్సవం**

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 13 సూర్య న్యూస్** ధనుర్మాసంలో వచ్చే ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ



స్వామివారికి వార్షిక ఆరుద్రోత్సవం నిర్వహించబడింది. ఈ ఆరుద్రోత్సవాన్ని ప్రతి నెలలో మాసోత్సవంగా నిర్వహిస్తుండగా, ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున మాత్రం వార్షిక ఆరుద్రోత్సవంగా జరిపించబడుతోంది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి శ్రీ స్వామివారికి మహాన్యాసపూర్వక లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన నిర్వహించబడ్డాయి. సోమవారం తెల్లవారుజామున శ్రీ స్వామివార్ల ప్రాతఃకాల పూజల అనంతరం ఉత్సవంలో భాగంగానే నందివాహన సేవ, ప్రధాన పురవీధులలో స్వామివార్ల ఉరేగింపు జరిపించబడ్డాయి. కాగా ఈ ఉత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి నిర్విఘ్నంగా ఉత్సవం జరగాలని ముందుగా గణపతిపూజ జరిపించబడింది. తరువాత లోక కల్యాణం కోసం నిర్వహించబడే ఈ ఉత్సవ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికి సుఖసంతోషాలు కలగాలని, సంకల్పం చేయబడింది. అనంతరం మహాన్యాసాన్ని జరిపి శ్రీ స్వామివారికి లింగోద్భవకాల ఏకాదశ



రుద్రాభిషేకం జరిపించబడింది. పంచామృతాలతోనూ, పలు ఫలరసాలతోనూ, ఆలయ ప్రాంగణంలోని మల్లికాగుండ పుణ్యజలంతోనూ ఈ అభిషేకం ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. తరువాత స్వామివారికి అన్నాభిషేకం, జరిపించబడింది. అనంతరం పలు రకాల పుష్పాలతో, బిల్వదళాలతో స్వామివారికి విశేషపూజలు జరిపించబడ్డాయి. సోమవారం వేకువజామున గం. 3.00లకుమంగళ వాయిద్యాల అనంతరం గం. 3.30 నిఎలకు సుప్రభాత సేవ, నిర్వహించబడింది. తరువాత శ్రీ స్వామివార్లకు ప్రాతకాలపూజలను జరిపించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖ మండపంలో ఉత్తరముఖంగా వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. అనంతరం శివాజీగోపుర ద్వార మండపంలో శ్రీస్వామి అమ్మవార్లను ఉత్తరముఖంగా వేంచేబు చేయించి నందివాహన సేవ జరిపించబడింది. అనంతరం గ్రామోత్సవం జరిపించబడింది. కాగా ప్రతీ ఉత్సవంలో ఆలయ మహాద్వారమైన తూర్పుద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళే స్వామిఅమ్మవార్లు సంవత్సరంలో రెండు



పర్యాయాలు మాత్రమే ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళడం విశేషం. ముక్కోటి ఏకాదశి రోజున మరియు శివముక్కోటి రోజున (వార్షిక ఆరుద్రోత్సవం రోజున) ఈ విధంగా శ్రీస్వామిఅమ్మవార్లు ఆలయ ఉత్తరద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్తారు. గ్రామోత్సవం తరువాత కూడా భక్తులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు వీలుగా ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున (బలిపీఠం సమీపంలో) వేంచేబు చేయించడం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభమైన తరువాత భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరిగింది. ఈ ఉత్సవంలో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు హెచ్.వీరయ్య స్వామి, స్థానాచార్యులు (అధ్యాపక) ఎం. పూర్ణానంద ఆరాధ్యులు, సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణశర్మ, ఆలయ పర్యవేక్షకులు, ముఖ్యభద్రతా అధికారులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎస్సై టి శ్రీరస్తునివాస్
## ప్రముఖ న్యాయవాదులు కే నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 13 సూర్య న్యూస్** జగ్గయ్యపేట మండలంలోనిషేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్ మరియు



ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి ఆటలు యువజనమైత్రికి బాటలు అనే నినాదంతో నిర్వహించే గ్రామస్థాయి ఆటల పోటీల్లో భాగంగా సోమవారం కబాడ్డి ఆటలను చిల్లకల్లు ఎస్ఐటి సూర్య శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాదులు కాసరగడ్డ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి క్రీడలు గత 40 సంవత్సరాలుగా నిర్వహించడం అభినందయకమని నేటి యువత కోడిపందాలు, జూదం వంటి వాటి వైపు వెళ్ళకుండా ఉండుటకుఈక్రీడలుఎంతోఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ నాగమణి, దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ్ తేజ, దంతాల నరేంద్ర, షేక్ బడే మియా, కోటా రవికుమార్, చల్ల శ్రీనివాసరావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు...
## రద్దు చేయడం దారుణం...ఎమ్మెల్యే రాచమల్లు

**మార్కెట్ నిర్మాణానికి మేము నిధులు ఇవ్వలేము..**

**స్థానిక మున్సిపల్ నిధుల నుండి పనులు చేసుకోండి**




**ప్రొద్దుటూరు జనవరి 13 సూర్య న్యూస్** గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరు పట్టణ అభివృద్ధి కోసం వందల కోట్లు నిధులు తెచ్చామని, కూటమి ప్రభుత్వం మున్సిపల్ అభివృద్ధి పనులు రద్దు చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో మార్కెట్, కాలువల ఆధునీకరణ, పైప్ లైన్ నిర్మాణ పనులకు ప్రభ్వమే పూర్తి స్థాయి నిధులు ఇవ్వాలన్నారు. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి ముఖ్య మంత్రిని ఒప్పించి నిధులు తేవాలన్నారు. 2019 నుంచి 2024 వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు తెచ్చామన్నారు. రూ.52 కోట్లతో కొత్త మార్కెట్ ప్రారంభించామని, రూ.51 నుంచి 61 కోట్లకు నిధులును పెంచామన్నారు. 17 నుంచి 18 కోట్ల పనులు మా హయాంలో చేశామన్నారు. జీఎస్టీ, ఇతర పన్నులు పోను ఫిజికల్ గా 50 కోట్ల పనులు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్త ఉత్తర్వులు ఇచ్చింది... నిధులు ఇవ్వలేము.. మున్సిపల్ నిధుల నుంచి ఖర్చు పెట్టుకోవాలి అని సారాంశమన్నారు. ఇది దుర్మార్గమన్నారు. రూ.320 కోట్ల మేర నీటి సరఫరా ఇతర పనులకుమున్సిపల్ నిధులతోనే పనులు చేసుకోవాలని ఉత్వరులు ఇవ్వడం సరికాదు .మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిఅనుమతి తీసుకొచ్చామన్నారు. కౌన్సిల్ లో కూడా చర్చకు తెస్తారన్నారు. ఈ పనులను ఎమ్మెల్యే సిఎం, మంత్రి దగ్గరకు వెళ్లి పోరాటం చేయాలన్నారు. మున్సిపల్ ఖజానా ఖాళీ అయ్యిందన్నారు. అమృత్ స్కీం కు మున్సివల్ నిధులు 150 కోట్లతో పూర్తి చేశామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, పోరెడ్డి నరసింహారెడ్డి, వరికూటి ఓబుల్ రెడ్డి, ఆయిల్ మిల్ కాజా, బాలాజీ, జంగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా భోగిమంటలు

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 13 సూర్య న్యూస్** సంస్కృతీ సంప్రదాయ పరిరక్షణలో భాగంగా దేవస్థానం సోమవారం



వేకువజామున "భోగిమంటలు" కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, పలువురు అర్చకస్వాములు, స్వామివారి ఆలయ పర్యవేక్షకులు ఎం. హరియనాయక్,



భద్రతవిభాగం పర్యవేక్షకులు ( ముఖ్య భద్రతాధికారి) సి. మధుసూదన్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈనాటి కార్యక్రమంలో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పిడకలు, ఎండుగడ్డి, వంటచెరుకుని వేసి "భోగిమంటలు" వేయబడ్డాయి. సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉంది.



ఈ భోగిమంటలు వేయడం వలన దుష్టపీడలు విరగడై, అమంగళాలు తొలగి సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనే భావనతో ఏటా దేవస్థానం ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**ఏపీ స్టేట్ బ్యూరో జనవరి 13సూర్య న్యూస్** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భారతీయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం,



జనసేన అధినేత పవన్ కల్యాణ్..పండగ సందడిలో తెలుగు రాష్ట్రాల పల్లెలు శోభాయమానంగా మారాయని పేర్కొన్న ఆయన.. భారతీయులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. పల్లె సౌభాగ్యమే%ౌ% దేశ సౌభాగ్యం అని తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు.'సూర్య భగవానుడు మకర రాశిలో ప్రవేశించే ఈ పుణ్య సమయాన ధాన్యరాసులను లోగిళ్లకు మోసుకువచ్చే ఈ సంక్రాంతి పండుగ వేళ భారతీయులందరికీ హృదయపూర్వకి శు భాకంక్షలు అని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు.. భోగిమంటలు.. పిండివంటల సమ్మేళనమే సరదాల సక్రాంతి, అటువంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి.. ఇది ప్రజలకు ఈ పండగపై ఉన్న మక్కువను తెలియజేస్తుంది.. ఉపాధి కోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలు లేక కొంత వరకు పలుచడడ్డాయి..ఈ సంక్రాంతి పండుగ వేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది.. పల్లె సౌభాగ్యమే.. దేశ సౌభాగ్యం.. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు సుభిక్షింగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అంటూ తన ప్రకటన లో పేర్కొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ కొరకు ఏర్పాటు చేసిన రంజన్ మిశ్రా
## అర్జీల స్వీకరణ కార్యక్రమానికి సమాయత్తం కండి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్**

**గుంతకల్లు జనవరి 13 సూర్య న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ ను నియమించడం జరిగింది.కమిషన్



అనంతపురం జిల్లా పర్యటన లో భాగంగా అనంతపురం పట్టణం లోని కలెక్టర్ కార్యాలయం నందు ఏకసభ్య కమిషన్ ఈనెల 20 వ తేదీన ఎమ్మార్పీఎస్, దళిత ప్రజా సంఘాల నుండి వినతులు స్వీకరణ మరియు జిల్లాలోని మాదిగలు పడుతున్నా ఇబ్బందుల పై వినతులు స్వీకరణ కార్యక్రమం వుంటుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా వ్యాప్తంగా సమాయత్తం చేసి వర్గీకరణ సక్రమంగా అమలు పరిచే భాగంగా గుంతకల్లు నియోజక వర్గం ఎమ్మెస్ పి, ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ సి. నరసింహులు మాదిగ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని అంబేడ్కర్ నగర్ కమ్యూనిటి హాల్ నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ పోరాటం చేసి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఇప్పుడు మన జాతి జాగ్రత్తగా వుండే అవసరం వుంది ఎందుకంటే కులగణన అనేది గత ప్రభుత్వంలో తప్పుల తడకగా చేయడం జరిగింది. నిజమైన మాదిగలకు అన్యాయం జరిగే అవకాశం వుంది కాబట్టి ఈ నెల 20 వ తేదీన జరుగు రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ వినతుల కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గంలో ప్రతిగ్రామం నుండి మాదిగలు తరలిరావాలి తరలి వచ్చి స్థానిక సమస్యల పై వినతులు ఇవ్వవలసిందిగా కోరుచున్నారు.అలాగే దళిత సంఘాలను కూడా కోరుతున్నా ప్రతి ఊరువాడా కదిలిరావాలని పిలుస్తున్నాం మనందరం ఎకం కావాలి అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు తగరం రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ, ఎస్సీ ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షుడు ఎం.మహేంద్ర, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు బాలాంజనేయులు,ఎం.ఈ.ఎఫ్ నాయకులు రామాంజనేయులు, రంగస్వామి, బిజెపి నాయకులు కృష్ణమూర్తి, కేశవ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఎల్లిపాయల ఆనంద్, నాయకులు తలారి ఆనందరాజు, దాసరి రవికుమార్,శీన, కసాపురం గ్రామ అధ్యక్షులు మోహన్ రమేష్,జయరామ్,రాజు, చిన్న,శరత్ పవన్,ఎం.రాజు, ఫక్కీరప్ప, శేఖర్,మండల కన్వీనర్ కున్నీ,పామిడి మండలాధ్యక్షుడు లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం -శివ ప్రసాద్ రెడ్డి

**వలసా రెడ్డి సిద్ధరామి రెడ్డి జ్ఞాపకార్థంగా గదులు నిర్మాణాలు**
**క్రీడాకారులకు రూ.లక్ష బహుమతిగా అందజేత**

**చిన్నగొట్టిగల్లు జనవరి 13 సూర్య న్యూస్ :** క్రీడలు తోనే మానసికోల్లాసం కలుగుతుందని వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం కీర్తిశేషులు మాజీ జడ్పీ చైర్మన్






వలసారెడ్డి సిద్ధరామి రెడ్డి క్రీడా మైదానంలో చిన్నగొట్టిగల్లు యువత క్రికెట్ ఆటలు నిర్వహించారు. ఈ సందర్భం గా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడాస్ఫూర్తి తో రాణించి పేరుప్రఖ్యాతి సంపాదించాలన్నారు. తన తండ్రి వలసారెడ్డి సిద్ధరామి రెడ్డి జ్ఞాపకార్థం గా 2గదులు నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేలా యువతకు లక్ష రూపాయలు బహుమతి గా అందించారు.క్రికెట్ వస్తు సామాగ్రిని అందజేసి క్రీడాకారులను ఆయన అభినందించారు.మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు ప్రజలకు వలసారెడ్డి సిద్ధరామి రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు.తండ్రి జ్ఞాపకార్థంతో ఆయన తనయుడు వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు.శివప్రసాద్ రెడ్డి స్థాపించిన అన్నదాన సత్రాలు, డిగ్రీ కళాశాల భవన నిర్మాణం, వృద్ధాశ్రమ నిర్మాణం,తలకోన లో అన్నదాన క్యాంటీన్ను నిర్మాణం ఇలా ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం సేవలంది స్తున్నారని ప్రశంసలతో ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో మురళి ప్రకాష్ కిరణ్ గురు నరేంద్ర చిరంజీవి లీల ప్రసాద్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లిలో వైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు

**ఆత్రేయపురం జనవరి 13సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి



శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థాన ప్రాంగణంలో వైభవంగా జరిగిన గోదాదేవి అమ్మవారు రంగనాథుల స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఘనంగా జరిగింది. ఉత్సవాల్లో భక్తులు వేలాదిగా తరలిరాగా ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.సాంప్రదాయ బద్ధంగా ప్రభుత్వం తరుపున కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు.గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం



అనంతరం ఎమ్మెల్యే దంపతులు దర్శించుకున్నారు.గోదాదేవి అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరుకున్నట్లు సత్యానందరావు తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని సత్యానందరావు దంపతులు దర్శించుకున్నారు. స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు.డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలోవాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్, అలాగే



కోనసీమ జిల్లా నీటి ప్రాజెక్టు ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కంఠంశెట్టి శ్రీనివాస్, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ రమేష్ రుద్రరాజు,ఎపుగంటి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆలూరు నియోజకవర్గం ఆరు మండలాల ప్రజలకు
### వైకుంఠం అభిమానులకు భోగి సంక్రాంతి కనుమ
## పండుగ శుభాకాంక్షలు

**ఆలూరు (రూరల్) జనవరి13 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వైకుంఠం అభిమానులకు మరియు



ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ మరియు మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి దంపతులు నూతన సంవత్సరంలో ముందుగా వచ్చిన భోగి,సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లతో పాటు తమ వెంట వెన్నంటి ఉన్న ప్రతి కార్యకర్తకు ఈ సంక్రాంతి వారి కుటుంబాలలో ఎనలేని సంతోషాలను తీసుకురావాలని, కోరుకుంటూ ఆకాంక్షిస్తున్నామన్నారు.సంక్రాంతి పండుగకి దూరప్రాంతం నుంచి బైక్ లేదా కార్లలో తమ ఊర్ల కు వచ్చే వాళ్ళు పండుగ అయిన తర్వాత తిరిగి తమ తమ ప్రాంతాలకు వెళ్తున్న వాళ్ళు జాగ్రత్తగా వెళ్ళి కుటుంబ సమేతంగా తిరిగి రావాలని కోరారు.తమ కోసం తమ ఇంటి వద్ద తమ తల్లి దండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు, భార్యపిల్లలు, బంధుమిత్రులు, ఎదురు చూస్తూ ఉంటారనీ,బైక్ పై వెళ్తున్న వాళ్ళు "హెల్మెట్" ధరించి ,కార్ లో వెళ్ళే వాళ్ళు " సీట్ బెల్ట్" ఉపయోగించడం మర్చి పోరాదని, నిదానమే ప్రధానంగా తమ వాహనాలను నడుపుతూ క్షేమంగా వారి వారి ఇళ్ళకు చేరుకోవాలని కోరారు.పండుగ ప్రతి సంవత్సరం వస్తుంది కానీ ప్రాణం పోతే మాత్రం తిరిగి రాదు. అందుకే వాహనాలు నడుపు వారు పలు జాగ్రత్తలను పాటించి వాహనాలను నడిపి పండుగలలో కుటుంబ సమేతంగా సంతోషాలను అందరితో కలిసి పండుగను జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలు వెలసిల్లాలని భగవంతున్ని కోరినట్లు వారు అన్నారు.

### సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్
## ఆవిష్కరించిన ఎస్సై మునీర్ అహ్మద్

**చిలమత్తూరు (రూరల్) జనవరి 13 సూర్య న్యూస్** మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మునిర్ అహ్మద్ చేతుల మీదుగా సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక




నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాన్ని తెలియజేసే కీలక పాత్ర జర్నలిస్టులని సూర్య వెలుగు దిన పత్రికకు మరియు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిలమత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్సైమునీర్ అహ్మద్ మరియుపోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి స్వగ్రామంలో
## భోగి మంటలు.. సంబరాలు

**ప్రొద్దుటూరు జనవరి 13సూర్య న్యూస్** సంక్రాంతి పండుగ సోమవారం భోగి సందర్భంగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్వగ్రామమైన రూరల్ పరిధిలోని రాధానగర్ లో వైభవంగా నిర్వహించారు. సోమవారం ఎమ్మెల్మే కుటుంబ సభ్యులు భోగి మంటలు వేశారు.




కోలాటాలు, కుటుంబ సభ్యులు చిన్నా పెద్దా తేడా లేకుండా అందురూ భోగి మంటల సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఆయన సోదరుడు రాఘవరెడ్డి, కుమారుడు నంద్యాల కొండా రెడ్డి తోపాటు కుటుంబ సభ్యులంతా పాల్గొన్నారు.

### సంక్రాంతి కానుకగా యానాది గిరిజనులకు
## నూతన వస్త్రాలు పంపిణీ...

**మేకపాటి మాల్యాద్రి నాయుడు**

**దుత్తలూరు జనవరి 13 సూర్య న్యూస్** నిరుపేద ప్రజలను ఆదుకోవడమే హిందూ ధర్మమంటూ, మేకపాటి మాల్యాద్రి నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దుత్తలూరు మండలం నర్రవాడ బీసీ కాలనీలో నివసిస్తున్న సుమారు 50కుటుంబాలు నిరుపేదలైన వారిని గుర్తించి, వారికి దాతల సహకారంతో సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పండగ పూట ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు వేసుకోవాలనే ఆలోచన ఉంటుందని కానీ, వారి ఆర్థిక పరిస్థితుల వలన కొత్త బట్టలు కొనలేక ఇబ్బందులు పడుతున్న వారికి, ప్రకాశం జిల్లా పామూరు పట్టణానికి చెందిన ప్రముఖ బట్టల వ్యాపారి దరిశి సత్యనారాయణ,



సేవా భారతి ప్రముఖులు పోబోలు శివ సహకారంతో పేదలకు నూతన వస్త్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. హిందూ ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ కూడా సంక్రాంతి కానుకగా పేదలకు తమ వంతు సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కాలనీ వాసి పావులూరి వెంగయ్య ఉన్నారు.

### సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి
## మహిళలకు ముగ్గుల పోటీల కార్యక్రమం

**యాడికి జనవరి 13 సూర్య న్యూస్** మండలంలోని రాయల చెరువు గ్రామంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో 60 మంది పాల్గొన్నారు వీటిలో గెలుపొందిన వారికి ఒకటి రెండు మూడు నాలుగు ఐదు ప్రైజ్ ఇవ్వడం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్ల సూర్యనారాయణగారు , జోన్ చైర్మన్ రవి కుమార్ రెడ్డి చార్టెడ్ ప్రెసిడెంట్ రవి ప్రసాద్ సత్యనారాయణ ఇస్మాయిల్ మురళీకృష్ణ అల్లా బకాష్ జయప్రకాష్ నాయుడు కత్తి రమేష్ ప్రసాద్ అలీమినేని కులశేఖర్ నాయుడు , గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.





### సీఆర్సీ సంక్రాంతి వేమన జయంతి సంబరాలను
# ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం జనవరి 13సూర్య న్యూస్ :** రావులపాలెంలోని శ్రీ పోతంశెట్టి రామిరెడ్డి పార్కులో కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి వేమన జయంతి సంబరాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. మాజీ శాసనమండలి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శిఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,చిలువూరి సతీష్ రాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తొలుత సీఆర్సీ ఆధ్వర్యంలో విక్టరీ వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, అశోక్ రెడ్డి,ఘన స్వాగతం పలికారు. అనంతరం



పార్కులోని వేమన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత అందరికీ ఆహ్లాదాన్ని ఇచ్చే రంగుల రాట్నం,జెంజ్ వీల్,పిల్లలకు వినోదాన్ని పంచే కార్యక్రమాలను సత్యానందరావు ప్రారంభించారు. భోగి భాగ్యాలతో అందరికీ భోగి శుభాకాంక్షలు భోగి భాగ్యాలు అందరి ఇంట వెలుగులు నింపాలని కోరుకుంటూ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేశారు.వాడపాలెం ఇంటి వద్ద మరియు కొత్తపేట బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన భోగి వేడుకల్లో ఎమ్మెల్యే సత్యానందరావు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

### తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను
# నేటి తరానికి తెలపాలి

**పోలీట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం**

**కొత్తపేట ఆర్.ఎస్.బీసీ కన్వెన్షన్ హాల్లో వైభవంగా సంక్రాంతి వేడుకలు**

**ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత**







**కొత్తపేట జనవరి 13సూర్య న్యూస్ :** నేటి తరానికి తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయాలని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ఆర్.ఎస్.బీసీ కన్వెన్షన్ హాల్లో జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, సిఆర్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు, యువతులు పట్టు చీరలు, లంగావోణిలతో సాంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేయడంతో తెలుగుదనం ఉట్టిపడింది. వేడుకల్లో భోగి మంటలు, డుడు బసవన్నల గంగిరెద్దు విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, గరగ నృత్యాలు, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బి .స్వర్ణ కు గ్రైండర్, రెండోవ బహుమతి కె.మౌలిక త్రివేణికి గ్యాస్ స్టవ్, ముడవ బహుమతి బి.తేజశ్రీ కి కుక్కర్ ను పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అందచేశారు. అలాగే మ్యూజికల్ చైర్స్, పిల్లలకు నిర్వహించిన పలు పోటీలలోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సత్యనారాయణ, జి.పి.నాయుడు, అక్కల రిశ్వంత్ రాయ్, దాసరి వీర వెంకట సత్యనారాయణ,కొప్పుల వీర వెంకట సత్యనారాయణ మూర్తి (బూరిబాబు)కముజు వెంకటేశ్వరరావు,గుబ్బల సత్తిపండు,కట్టా నాగమోహన్, యనమదల శ్రీను,కముజు తాతజి,మామిడిశెట్టి వెంకటేష్,కడలి భీమా,బొంతు గౌరీ శంకర్ ,కొప్పిశెట్టి నాని,జోగి గని, కుడుపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కైలాసవాహనంపై శ్రీ స్వామిఅమ్మవార్లు

**శ్రీగిరిలో వైభవంగా కొనసాగుతున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు**

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 13 సూర్య న్యూస్** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మూడవనాడైన సోమవారం శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం జపాలు, రుద్రపారాయణలు, చతుర్వేద పారాయణలు, చేయబడ్డాయి. తరువాత మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం, చండీహోమ కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా సోమవారం సాయంత్రం ప్రదోష కాలపూజలను, హోమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడతాయి.






**కైలాసవాహన సేవ:-** ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సోమవారం సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించారు. ఈ సేవలో శ్రీ స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో రావణవాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

**నేటి కార్యక్రమాలు:-** ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, చండీశ్వర పూజ, మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్టానాలు, రుద్రహోమం, సాయంకాలం నిత్య హవనాలు. బలిహరణలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు.

**నేడు ముగ్గుల పోటీలు:-** సంక్రాంతి సందర్భముగా మంగళవారం మహిళలకు ముగ్గులపోటీలు కూడా నిర్వహించబడుతున్నాయి. ఆలయ దక్షిణ మాడవీధిలో ఈ పోటీలు నిర్వహించబడుతాయి.

# భోగి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు






**యాడికి జనవరి 13 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 150 మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. అంతకుమునకు లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అస్మిత్ రెడ్డి ముగ్గులు వేసిన ప్రాంగణాన్ని కలియతిరిగి మహిళలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం జరిగిన ముగ్గుల పోటీల్లో గెలిచిన మహిళలకు, సిఐ ఈరన్న స్థానిక టిడిపి నాయకులు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రిఫ్రిజిరేటర్ ను పోలా సరిత గెలుపొందారు. రెండవ బహుమతి వాషింగ్ మిషన్ ను దాసరి సరళ గెలుపొందారు. మూడవ బహుమతి ఎయిర్ కూలర్ ను శరణ్య గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, జనసేన కన్వీనర్ సునీల్, బిజెపి కన్వీనర్ గంగాధర్ గొర్తి లక్ష్మి, రాజశేఖర్ నాయుడు, యాడికి సర్పంచ్ పందు అనురాధ, నిట్టూరు సర్పంచ్ ఈశ్వరమ్మ, రాజారెడ్డి, చలమారెడ్డి, నరసింహ చౌదరి, బొట్టు శేఖర్, మధురాజు, తాండ్ర విక్రమ్, విశ్వనాథ, నీలకంఠ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వద్ది రాజా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకి మెరుగైన సేవలు అందించాలి

**బుక్కరాయసముద్రం - 4 గ్రామ సచివాలయాన్ని, మండల పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్..**




**బుక్కరాయసముద్రం జనవరి 13 సూర్య న్యూస్** గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం బుక్కరాయసముద్రం - 4 గ్రామ సచివాలయాన్ని, మండల పోలీస్ స్టేషన్ ని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బుక్కరాయసముద్రం మండల పోలీస్ స్టేషన్ లో వర్షం నీటిని ఒడిసి పట్టేందుకు ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతను వారు పరిశీలించారు. అనంతరం బుక్కరాయ సముద్రం - 4 గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూసుకోవాలన్నారు. సచివాలయంలో ఎంత మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు, రిజిస్టర్ ల మెయింటెనెన్స్, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తహసీల్దార్ పుణ్యవతి, సిఐ కరుణాకర్, ఎంపిడిఓ సాల్మన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలపై పోలీసుల దాడులు

**12మంది పై కేసునమోదు..19 బైకులు...ఒక ఆటో స్వాధీనం**

**23వేలా5వందల నగదు స్వాధీనం**





**మహానంది జనవరి 13 సూర్య న్యూస్** నల్లమల అటవీ సమీప ప్రాంతంలో కోడిపందాలు ఆడుతున్న వారిపై మహానంది పోలీసులు దాడులు నిర్వహించినట్లు ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నంద్యాల జిల్లా, మహానంది మండల పరిధిలోని బసవాపురం నల్లమల అటవీ సమీప ప్రాంతంలో కొందరు కోడిపందాలు ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బంది సహకారంతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అక్కడ కోడిపందాలు ఆడుతున్న దాదాపు12 మందిని అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసిన్నట్లు తెలిపారు.వారివద్ద 23వేల 5వందల నగదుతో పాటు, 19 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అలాగే ఒక ఆటో,5 పందెం కోళ్లు స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు.మరికొందరు పరారైనట్లు తెలిపారు. వారికోసం విచారణ చేస్తున్నట్లు తెలిపారు.


## మహానందీశ్వరుని ఆన్నాభిషేకం




**మహానంది జనవరి 13సూర్య న్యూస్:** మహానందిలో లోకకళ్యాణార్థం శ్రీ మహానందిశ్వర స్వామి వారికి సోమవారం అనాభిషేకం పూజలు వైభవంగా నిర్వహించారు. ఈవో నలకాలవ శ్రీనివాసురెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ వేదమంత్రాల మధ్య స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం అన్నాభిషేకం పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. హైదరాబాద్ వాస్తవ్యులు వారణాసి రామ్మోహన్రావు విజయలక్ష్మి దంపతులు సహకారంతో అన్నాభిషేకం నిర్వహించినట్లు ఆలయ వేదపండితులు తెలిపారు.

### పాములపాడులో ఉత్సాహంగా
## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతుల అందజేత**




**పాములపాడు జనవరి 13సూర్య న్యూస్** భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా రంగు రంగుల రంగవల్లి ముగ్గులు పాములపాడు లోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణంలో మహిళలు వేసిన ముగ్గులు చాటి చెప్పాయి. నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పాములపాడులో అంగరంగ వైభవంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముత్యాల ముగ్గులు నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఆవరణంలో ముగ్గుల పోటీలో నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్ రెడ్డి, జనసేన నాయకులు రాము, శ్రీ వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీ మోహన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చల్లా దామోదర్ రెడ్డి, ఆర్ఎస్ఆర్, రాము మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో ముగ్గులకు అధిక ప్రాధాన్యం ఉంది. ముగ్గులు వేయడానికి ఎంతో చారిత్రక సంబంధం కూడా ఉంది. ముగ్గుల్లో తామర పువ్వు, పూల ఆకారాలు, నెమళ్లు, మామిడి పండ్లు, చేపల చిహ్నాలు ఎక్కువగా ఉంటాయి. రంగురంగుల ముగ్గులను చూసినప్పుడు ప్రశాంతత, దైవిక శక్తుల ఉనికిని అనుభవిస్తారు. ఇంట్లోకి దేవతలను స్వాగతించడానికి, ప్రజలను ఆశీర్వదించడానికి దేవతల చిత్రాలను, లక్ష్మీ దేవి పాద చిహ్నాలను గీస్తారు. అలాగే అతిథులను స్వాగతించడానికి కూడా ఇలా ముగ్గులు వేస్తారు. అయితే చరిత్ర మాత్రం చెడున అరికట్టి మంచి చేకూరాలనే ఉద్దేశ్యంతో తెల్లటి బియ్యపిండితో ముగ్గు వేస్తారని చెబుతోంది. ముగ్గులు వేసే ముందు గుమ్మం శుభ్రం చేయడం, పిండితో ముగ్గు వేయడం వల్ల క్రిమి కీటకాలు రాకుండా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ముగ్గు వేస్తున్నప్పుడు వంగి లేవడం వల్ల శరీరానికి మంచి వ్యాయామం అవుతుంది, ఇది యోగాసనం లాంటి ప్రయోజనాలను కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మధు సూధన్, తెలుగు మురళి, అబ్రహం, గోపాల కృష్ణయ్య, ఎ రామకృష్ణ, విజయ భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, వాసు, ఆవులయ్య, రమేష్, బూత్ కమిటీ చైర్మన్ రాయపాటి రేణుక, రామలింగం, శ్రీనివాసరావు తదితరు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో చిన్నారులకు భోగిపండ్ల వేడుక




**మహానంది జనవరి 13 సూర్య న్యూస్ :** భోగి పండుగ సందర్భంగా మహానంది దేవస్థానంలో సోమవారం సామూహిక భోగిపండ్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు వందమంది ఐదేళ్లలోపు పిల్లలకు భోగిపండ్లు వేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ కడప కాలువ అభివృద్ధి అధ్యక్షులు పన్ను రామలింగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో నల్లబోతుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గొబ్బెమ్మలు, గొబ్బి పాటలు, హరిదాసులు, చలిమంటలతో సంక్రాంతి పండుగ తెలుగు సంప్రదాయాలతో ఎంతగానో ముడిపడి ఉందన్నారు. ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి వేడుకలు భోగితో మొదలవుతాయన్నారు. భోగినాడు రోజున చిన్నారులకు భోగిపండ్లు పోయడం సంప్రదాయంగా వస్తుందన్నారు. మహత్తర కార్యక్రమాన్ని శ్రీ గంగా కామేశ్వరి సహిత మహానందిశ్వర స్వామి క్షేత్రంలో జరుపుకుంటున్న చిన్నారులందరూ ఎంతో అదృష్టవంతులని పేర్కొన్నారు. చిన్నారులందరికీ స్వామిఅమ్మవార్ల కృపాకటాక్షాలు ఎల్లవేళలా లభిస్తూ ఉండాలన్నారు.